www.suryaa.com

# విలేకరులు కావలెను

ఖమ్మం జిల్లాలో..

ఖమ్మం రూరల్,
కల్లూరు రూరల్, ఏన్కూర్

ఆసక్తి కలవారు సంప్రదించాల్సిన అడ్రెస్ :
సూర్య సత్యనారాయణ పి, ఖమ్మం సూర్య బ్యూరో,సెల్ : 91820 39525


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...




శుక్రవారం 7, ఫిబ్రవరి 2025 8 పేజీలు

## రియల్ ఎస్టేట్ ముసుగులో

# ఇసుక జాలు కబ్జా!



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:** వందల సంవత్సరాల చరిత్ర కలిగిన పది అడుగుల వెడల్పుతో ఉన్న ఇసుక జాలు నేడు కనుమరుగయ్యింది. సుమారు 100 ఎకరాల పంట పొలాలకు సాగర్ నీళ్లు అందించిన ఇసుక జాలు కబ్జాకు గురైంది. అడిగే వారెవరు లేరు అనుకున్నారేమో కంటికి కనపడకుండా మాయం చేశారు. ఖమ్మం నుండి బోనకల్లు వెళ్లే ప్రధాన రహదారిలో ఉన్న పందిళ్ళపల్లి గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డు నుండి గ్రామానికి ఆనుకొని తోకమడుగు వాగులో వరకు ఉన్న ఇసుకజాలును రియల్ ఎస్టేట్ ముసుగులో కబ్జా చేశారు కొందరు వ్యాపారస్తులు.

వివరాలు 2లో..



- వందల సంవత్సరాలుగా ఇసుక జాలు నుంచి వచ్చే సాగునీటిపై ఆధారపడ్డ రైతుల పరిస్థితి ఏమిటి....?
- రైతుల అవసరం కోసం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి సంవత్సరం రెండు లక్షలు ఖర్చు చేస్తున్న ప్రభుత్వాలు.....
- సుమారు 100 ఎకరాల పంట భూములకు నీరు అందించిన ఇసుకజాలు...
- తమకేం పట్టినట్టు చోద్యం చూస్తున్న పరిపాలన యంత్రాంగం....

- కూలిన బతుకులకు ఆసరా ఏది..?
- న్యాయం చేకూర్చాలని అఖిలపక్షాలకు భాదితుల వేడుకోలు
- ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా అఖిలపక్షాలు అడుగెయ్యాలి

## ట్రాక్టర్ ప్రమాద క్షతగాత్రుల

# గోడు వినేదెవరు..!?



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్) :** జనవరి 31న శుక్రవారం బోనకల్ సమీపంలోని ఎన్ఎస్ పి కాలువ వద్ద జరిగిన ట్రాక్టర్ బోల్తా ప్రమాదంలో బోనకల్ గ్రామానికి చెందిన యార్లగడ్డ వరమ్మ మృతి చెందగా, సుమారు 12 మంది క్షతగాత్రులు తీవ్ర గాయాల పాలై ఖమ్మంలోని పలు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. మరో ఇద్దరు క్షతగాత్రులను అత్యవసర చికిత్స నిమిత్తం వారి కుటుంబ సభ్యులు హైదరాబాద్ తీసుకెళ్లారు. రోజు కూలీ కి వెళుతూ ప్రమాదానికి గురైన ఈ కూలీలు వైద్యానికవుతున్న ఖర్చు చూసి గుండె పగులుతున్నారు. ధైర్యం చెడుతున్నారు.

2వ పేజీలో...



## జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)-** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 10వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం రోజున ఒకటి నుండి 19 సంవత్సరాల వయసు గల వారందరికీ నులిపురుగులను నివారించే ఆల్బెండజోల్ మాత్రలను అందించాలన్నారు.

2లో

## క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయి

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

ఘనంగా జిల్లా పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ మీట్-2025




**కొత్తగూడెం క్రైమ్,సూర్య(మేజర్ న్యూస్)-** క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు.జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ అయిన హేమచంద్రపురంలోని పెరేడ్, క్రీడా మైదానంలలో గురువారం జిల్లా పోలీసుల యాన్యువల్ స్పోర్ట్స్ మీట్-2025 ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొని జిల్లా పోలీస్‌శాఖలోని విభాగాల వారీగా చేసిన అద్భుతమైన పెరేడ్ ను తిలకించారు.అనంతరం యానిమల్ స్పోర్ట్స్ మీట్ ఫ్లాగ్ ను ఎస్పీ ఆవిష్కరించారు. అనంతరం ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీస్ శాఖలో పనిచేసే పోలీస్ అధికారులు, సిబ్బంది నిత్యం తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారన్నారు.

2లో



## సంపూర్ణ స్వస్థత ఆరోగ్యం ప్రతి ఒక్కరి హక్కు

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

రోగులకు స్వాంతన కలిగించేలా వైద్యులు సేవలు అందించాలి

ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్.సి.డి. క్లినిక్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్‌లి



7లో



## పెన్షన్, రేషన్ కార్డుకు అవకాశం ఇవ్వండి

- కార్పొరేటర్ శరత్ ఆధ్వర్యంలో ఆర్టీసీ విశ్రాంత కార్మికుల వినతి
- సానుకూలంగా స్పందించిన కమిషనర్

**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆసరా పెన్షన్, రేషన్ కార్డు కు అవకాశం ఇవ్వాలని ఆర్టీసీ విశ్రాంత కార్మికులు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు 50వ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక ఆగష్య ను గురువారం కలిశారు. ఆర్టీసీ ఎంప్లాయిస్ కి వచ్చే తక్కువ పెన్షన్ వల్ల వారికి గవర్నమెంట్ పెన్షన్ కి అర్హులుగా చేయాలని వారి సమస్యను వివరించారు . రేషన్ కార్డు కూడా అందజేయాలని కోరారు. కమిషనర్ సానుకూలంగా స్పందించి వారికి వచ్చే పెన్షన్ గురించి తెలుసుకొని జిల్లా కలెక్టర్ తో చర్చించి రిటైర్డ్ ఆర్టీసీ కార్మికులకు కూడా పెన్షన్ వచ్చే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు సంఘం పట్టణ అధ్యక్షుడు బి వి రావు, 50వ డివిజన్ కి సంబంధించిన రిటైర్డ్ ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.

# ఐలయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించాలి







**సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**

**పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఐలయ్య సంతాప సభ**

**భద్రాచలం సూర్య( మేజర్ న్యూస్)-** అమరజీవి స్వర్గీయ కాసాని ఐలయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. కాసాని ఐలయ్య సంతాప సభ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన గురువారం జరిగింది. ముందుగా ఐలయ్య చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో పాలకులు అవలం బిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా క్షేత్రస్థాయిలో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్లో పేదలు, కార్మికులు, ఉద్యోగులు రైతాంగం సమస్యలను పట్టించుకోలేదని అన్నారు. కార్పొరేట్ ప్రయోజనాలను కాపాడే విధంగా బడ్జెట్ను రూపొందించారని ప్రజా ప్రయోజనాలను విస్మరించారని అన్నారు. ఈ బడ్జెట్లో నిరుద్యో గులకు ఉపాధి అవకాశాలు చూపించే మార్గం చూపలేదని అన్నారు. ఇది ఎన్నికల బడ్జెట్ లా ఉన్నదని ఎన్నికలు జరగబోయే ఢిల్లీ, బీహార్ రాష్ట్రాలకు ఎక్కువ నిధులు కేటాయించి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు నిధులు కేటాయించకుండా మోసగించారని అన్నారు. తెలంగాణ నుండి 8 మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న నిధులు రాబట్ట లేకపోయారని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు పెంచుతూ కేంద్రం ఆమోదించిందని ఇది ఈ ప్రాంతానికి తీవ్ర నష్టమని అన్నారు. భద్రాచలం కు బిజెపి తీవ్ర ద్రోహం చేస్తుందని దుయ్యబట్టారు. రానున్న కాలంలో కాసాని ఐలయ్య స్ఫూర్తితో ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి, కే బ్రహ్మాచారి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు సీనియర్ నాయకులు బిబిజి తిలక్ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు యు జ్యోతి, జీవనజ్యోతి, డి రాఘవయ్య, అజయ్ కుమార్, కోరాడ శ్రీనివాస్,సిహెచ్ మాధవరావు, ఎస్ డి ఫిరోజ్, పాల్గొన్నారు.

# ఏఐటియుసి కృషి వల్లే డిపెండెంట్ల వయసు పెంపు

**సారయ్య , నజీర్ అహమ్మద్.**





**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్న్యూస్)** ఏఐటీయూసీ కృషి వల్ల నేడు సింగరేణి యాజమాన్యం డిపెండెంట్ల వయసు 35 నుంచి 40 సంవత్సరాల వరకు పెంపు చేసి ఉత్తర్వులు జారీ చేశారని ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎండి నజీర్ అహ్మదులు గురువారం ప్రకటించారు. సింగరేణిలో కారుణ్య నియామకాల ఉద్యోగ పరిమితిని 35 నుండి 40 సంవత్సరాలకు పెంచుతూ ఇదివరకే యజమాన్యం సిఆర్పి/పిఈఆర్/ఐఆర్/సి/081/176 తేదీ 05-02-2025తాజాగా ఆదేశాలు జారీ చేయగా బుధవారం సాయంత్రం ఉత్తర్వుల అమలుకు సింగరేణి క్షేత్రస్థాయిలో సర్కులర్ విడుదల చేసిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్లు పేర్కొన్నారు. కార్మికుడు మరణించిన లేదా మెడికల్ ఇన్వాల్యుడేషన్ అయినా, వారసుడికి 35 సంవత్సరాల లోపు వయసు ఉంటేనే ఇదివరకు ఉద్యోగం ఇచ్చేవారని, నేడు విడుదల చేసిన సర్కులర్ ఆదేశాలతో 40 సంవత్సరాల వయసు ఉన్న డిపెండెంట్ లకు ఉద్యోగం ఇస్తారని వారు తెలిపారు. 2018 మార్చి9 నుండి 2024 జూన్ 9 వరకు పెండింగ్లో ఉన్న డిపెండెంట్లకుఈ కొత్త సర్కులర్తో ఇప్పుడు ఉద్యోగాలు లభిస్తాయని, కొన్ని సంవత్సరాల నిరీక్షణకు ఈ కొత్త సర్క్యులర్తో పెండింగ్లో ఉన్న డిపెండెంట్ లకు ఊరట లభిస్తుందని వారు తెలిపారు. ఇది ఏఐటియుసి గుర్తింపు సంఘంగా ఎన్నికైన తర్వాత యాజమాన్యం తో పలు మార్లు మాట్లాడి పరిష్కరించడం జరిగిందని వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఓసీ ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలి

**ఎమ్మెల్యే కూనంనేనికి వినతి పత్రం అందజేసిన అఖిలపక్షం**



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** ఇల్లందు జేకే 5 ఓపెన్ కాస్ట్ విస్తరణ ప్రాజెక్టు లో నిర్వాసితులకు నిర్వాసిత పునరావాస చట్టం 2013 ప్రకారం పరిహారం చెల్లించకుండా అక్కడ నివసిస్తున్న ప్రజలు తమ సింగరేణి లీజులో ఉన్న ప్రాంతం కాబట్టి సింగరేణి సంస్థ ప్యాకేజీ ఇవ్వ బోదని అధికారులు చెబుతున్నారని అట్టి విషయమై కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కు ఇల్లందు వివిధ పార్టీల అఖిల పక్షం వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా అఖిల పక్ష నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ భూ నిర్వాసితుల చట్టం2013 చట్టం ప్రభుత్వ భూమిలో గుడిసెలు,గుడారాలు వేసుకొని సంచార జాతుల జీవిస్తున్న సందర్భంలో సైతం వారికి కూడా ఈ ప్రాజెక్టు చట్టం కింద పరిహారం చెల్లించాలని చట్టం చెబుతుంటే సింగరేణి ప్రాంతంలో శతాబ్ద కాలంగా ఇళ్లు నిర్మించుకుని జీవిస్తున్న ప్రజల పట్ల సింగరేణి నిరంకుశంగా వ్యవహరిస్తుందని వాపోయారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తమ సమస్య పై అసెంబ్లీ లో మాట్లాడాలని, జిల్లా కలెక్టర్,సింగరేణి సీ అండ్ ఎండిలను కలిసి మాట్లాడాలని అఖిలపక్షం నేతలు విజ్ఞప్తి చేశారు. నిర్వాసితులకు సింగరేణి ప్యాకేజీ ఇవ్వాలని , నిర్వాసిత కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఈ ప్రాంతంలో సింగరేణి నిధులతో మౌళిక సదుపాయాల కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నేత కే. సారయ్య, సిపిఎం నాయకులు అబ్దుల్ నబీ, కాంగ్రెస్ పార్టీ నుండి హరికృష్ణ, టీడీపీ క్లింట్ రోచ్,మాజీ ఎంపీటీసీ పూణెం సురేందర్, బీఆర్ఎస్ నేత సదరం మహేష్ ,సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ నేత లాలు, సిపిఐ నాయకులు దేవరకొండ శంకర్, మంచాల వెంకటేశ్వర్లు, నజీర్అహ్మద్, వల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో ఈనెల 12న ఐటిడిఎ ఆధ్వర్యంలో జాబ్మేళ



**అశ్వారావుపేట సూర్య, (మేజర్న్యూస్)-** ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలో గల గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించే నిమిత్తం ఈనెల 12న సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థభద్రాచలం ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఐటిడిఎ పిఓ బి రాహుల్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో నేరుగా ఉపాధి కోసం మెడ్ ప్లస్, నవత రోడ్డు ట్రాన్స్పోర్ట్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలతో పాటు గిరిజన నిరుద్యోగ యువతకు ఐటిసి ప్రథమం సంస్థ ద్వారా బ్యూటీషియన్, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ శిక్షణ లను రెండు నెలల ఉచిత భోజన వసతి తో పాటు శిక్షణ ఇప్పించి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఇందుకు విద్యార్హతలు ఎస్-ఎస్సి, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా ఇన్ ఫార్మసీ, డిప్లొమా, పీజీ, బీటెక్ చదివి ఉండాలని తెలిపారు. కావున ఉభయ జిల్లాల్లో ఆసక్తి గల నిరుద్యోగ గిరిజన యువత తమ తమ విద్యార్హత పత్రాలు, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ జిరాక్స్ సర్టిఫికెట్లతో ఈనెల 12వ తేదీ ఉదయం 9 గంటలకు ఐటిడిఏ భద్రాచలం ప్రాంగణంలో గల యూత్ ట్రైనింగ్ సెంటర్ నందు ఇంటర్వ్యూకి హాజరు కావాలన్నారు. పూర్తి సమాచారం కొరకు 8179 925586, 6302608905 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

# షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం

**రేవంత్ రెడ్డి సర్కారు చేపట్టిన వర్గీకరణ రాజ్యాంగాన్ని అవమానపరిచేలా ఉంది**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన ఎస్సీ వర్గీకరణ ఉపసంహరించుకోవాలి**

**అన్నదమ్ముల్లాగా కలిసి ఉన్న దళితులను విడదీయడం కుట్రలో భాగమే**

**ఎస్సీల రిజర్వేషన్ 20శాతానికి పెంచాలి**



**భద్రాచలం,సూర్య(మేజర్న్యూస్)-** దళితులను విచ్ఛిన్నం చేసే కుట్రలో భాగంగానే ఎస్సీ వర్గీకరణ పేరుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణకు పూనుకున్నాయని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాలమహానాడు అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ఎస్సీలను మూడు గ్రూపులుగా విభజిస్తూ ఉభయ సభల ఆమోదం తెలపడం మాలలకు అన్యాయం చేయడమేనని, ఏకసభ్య కమిషన్ మాలలకు ఏకపక్షంగా మారిందని, వర్గీకరణ ఉభయ సభల్లోఆమోదం తెలపడం రాజ్యాంగాన్ని అవమానించడంగానే తాము భావిస్తున్నామని ఆయన తెలిపారు.ఎస్సీలను మూడు భాగాలుగా విభజిస్తూ జస్టిస్ షమీమ్ అక్తర్ ఆధ్వర్యంలో ని ఏకసభ్య కమిషన్ ఇచ్చిన నివేదికను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ, శాసనమండలిలో ప్రవేశపెట్టి వర్గీకరణఅమలుకు ఆమోదం తెలపడాన్ని ఆయన ఖండించారు.కేంద్ర ప్రభుత్వానికి మందకృష్ణ మాదిగ తప్పుడు తడకల లెక్కలు మోడి వైఖరిని చూసి రేవంత్ రెడ్డి ప్రభుత్వము అసెంబ్లీలో నివేదికలు చదవడం విడ్డూరంగా ఉందన్నారు. జనాభా ప్రతిపాదిక లెక్కలతో మాలలు రాజ్యాంగ పొలాలను సమాధి చేశారన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 ప్రకారం పార్లమెంటు మాత్రమే చట్ట సవరణ చేసే అధికారం ఉన్న అవేమీ పట్టనట్టు రాష్ట్ర ప్రభుత్వం వివరించడం సరైనది కాదన్నారు. 2011 జనాభా ప్రాతిపదికన మాలలు 13 సంవత్సరాల అనంతరము 2025 సంవత్సరములో మాలలు 5 శాతం ఎలా తగ్గిపోతారని రోజురోజుకు జనాభా పెరుగుతుంటే మాలల శాతం తగ్గిందంటూ గణాంకాలు సరైనవి కాదన్నారు. ఎస్సీలకు 20 శాతం రిజర్వేషన్ పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన సర్వేలు దళితులను విచ్ఛిన్నం చేయడానికే నని, అన్నదమ్ముల్లా కలిసి ఉండే దళితులను విడదీశారని మండిపడ్డారు. కేవలం దళితులను విచ్ఛిన్నం చేసే అందుకే వర్గీకరణను కట్టుదిట్టంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలును ఆరోపించారు. వెంటనే ఎస్సీ వర్గీకరణ వంశాన్ని రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు జయరాజు, దశమ శాంతిరాజు, ఏసు, శివ, బలరామకృష్ణ, నాని, సామెల్, తదితరులు పాల్గొన్నారు

# క్రీడలతో మానసిక ఉల్లాసం

**మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి**

**ప్రారంభమైన బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పోటీలు**




**కొత్తగూడెం మున్సిపాలిటీ, సూర్య (మేజర్ న్యూస్)-** క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని, ఆటలు మనోధైర్యంతో పాటు శరీర దృఢత్వం కూడా ఉంటుందని కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. ఈ నెల 9 వరకు భద్రాద్రి జిల్లా కేంద్రం కొత్తగూడెంలో జరగనున్న సుధాకర్ రెడ్డి మెమోరియల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ ఇంటరనేషనల్ బ్యాడ్మింటన్ కోచ్ స్వర్గీయ గుజ్జుల సుధాకర్ రెడ్డి మెమోరియల్ పేరిట వరుసగా పదో రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పోటీలను నిర్వహిస్తున్న సావిత్రి సుధాకర్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో బాడ్మింటన్ పోటీల నిర్వాహకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పోటీలు

### హాజరైన కలెక్టర్ జీవి పాటిల్, ఎమ్మెల్యే కూనంనేని, టీపీసీసీ నాగా సీతారాములు





**కొత్తగూడెం మున్సిపాలిటీ, సూర్య (మేజర్ న్యూస్) :** ఈ నెల 9 వరకు భద్రాద్రి జిల్లా కేంద్రం కొత్తగూడెంలో జరగనున్న సుధాకర్ రెడ్డి మెమోరియల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, నాగా సీతారాములు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఇంటరనేషనల్ బ్యాట్మింటన్ కోచ్ స్వర్గీయ గుజ్జుల సుధాకర్ రెడ్డి మోమోరియల్ పేరిట వరుసగా రాష్ట్ర స్థాయి బ్యాట్మింటన్ పోటీలు నిర్వహిస్తున్న సావిత్రి సుధాకర్ రెడ్డి ని అభినందించారు.

## సబ్బతి మంగాయమ్మ చిత్రపటానికి పలువురు ప్రముఖుల నివాళి



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) –** జూలూరుపాడుకు చెందిన సబ్బతి మంగాయమ్మ ఇటీవల కన్నుమూసారు.ఆమె మరణించిన సమాచారం తెలిసిన కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ జిల్లా సీనియర్ నాయకులు అరెం రామయ్య మంగాయమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె కుమారులు ఏసిపి విష్ణుమూర్తి, సీనియర్ పాత్రికేయులు శివమూర్తి లను పరమర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## దివ్యాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ క్యాంప్

### ఫిజియోథెరపి వల్ల కొంత ఉపశమనం పొందవచ్చు : డాక్టర్ శ్రీదేవి



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దివ్యాంగ విద్యార్థినీ,విద్యార్థులకు ఫిజియోథెరపి క్యాంప్ నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి జుంకీలాల్ సూచనలతో హైస్కూల్ లోని దివ్యాంగులై విద్యార్థులకు ఫిజియోథెరపీ క్యాంపును ప్రతి గురువారం జూలూరుపాడు హైస్కూల్ వద్ద ఫిజియోథెరపీ నిర్వహించబడుతుందని ఫిజియోథెరపీస్ట్ డాక్టర్ శ్రీదేవి తెలిపారు. జూలూరుపాడు మండలంలో ఎవరైనా కాళ్లు చేతులు వంకర పోయినటువంటి వారు పుట్టుకతో పోలియోకు గురైనవారు ఈ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఫిజియోథెరపీ చేయడం వల్ల శారీరక నొప్పుల నుంచి ఉపశమనం పొందవచ్చు అని తెలిపారు. ఈ క్యాంపును మన జూలూరుపాడు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ లక్ష్మీ నరసయ్య, స్పెషల్ ఎడ్యుకేటర్ నాగ రమేష్, ఐఆర్పి ఆర్ సాంబశివరావు, జె శ్రీను సందర్శించారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలి

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము



**దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్)–** జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేసారు.ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ మరణాన్ని సవాలుగా తీసుకొని ప్రజల కోసం పనిచేస్తున్న విలేకరులు తన కలాన్ని నమ్ముకొని బ్రతుకుని ఏ క్షణంలో మరణ వస్తుంది తో అని ఆలోచించకుండా నిజాయితీగా నిర్భయంగా ప్రజలకు న్యాయం జరిగే విధంగా తెల్లవారక ముందే వార్తలు ప్రజలకు వద్దకు తీసుకెళ్తున్నారన్నారు. విలేకరులకు ప్రభుత్వాలు హామీలు ఇస్తున్నారు తప్ప నాయకులు పదవులు పొంది లబ్ధి పొందుతున్నారు తప్ప వారికి ఎలాంటి ఇండ్ల స్థలాలు, ఇండ్లు, వారికి ప్రమాద బీమా ఇన్సూరెన్స్ ఏ ప్రభుత్వాలు ఇవ్వటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇండ్లు ఇవ్వకపోతే ప్రాణ త్యాగాల కు వెనకాడదని వారి కోసం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పోరాటాలు ఉధృతం చేస్తుందని హెచ్చరించారు.

# కార్మిక హక్కుల, సంక్షేమం కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతాం

### నూతన బొగ్గు గనులు లేక కళ తప్పుతున్న సింగరేణి

### కార్మికుల సొంతి ఇంటి కళ నెరవేర్చాలి

### ప్రైవేటీకరణ విధానాలను మానుకోవాలి

### లాభాల కోసమే యాజమాన్యం ప్రయత్నిస్తోంది

### విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే కూనంనేని, ఏఐటీయూసీ అధ్యక్షుడు సీతారామయ్య



**చుంచుపల్లి,సూర్య(మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని బాబుక్యాంపులోని సీపీఐ కార్యాలయంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రానికే తలమానికంగా, గుండెకాయగా ఉన్న సింగరేణికి ఎంతో ఘనమైన చరిత్ర ఉందని ,లక్ష మందితో కళకళలాడే సింగరేణి నేడు కళ తప్పిందన్నారు. కొత్త మైన్స్ రాకపోగా,ప్రైవేటీకరణ చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా సింగరేణి ప్రాంతంలో ఉన్న బొగ్గు బ్లాకులను సింగరేణికి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం, యాజమాన్యం గట్టిగా నిలబడడం లేదని, సింగరేణిని కాపాడుదామనే ఆలోచన కనిపించడం లేదని విమర్శించారు. కేవలం లాభం కోసమే ప్రయత్నిస్తున్నారు, సింగరేణి ప్రాంతంలో సింగరేణి మనుగడకే ప్రశ్నార్థకంగా ప్రభుత్వం యాజమాన్యం తీరు ఉన్నదన్నారు. సంస్థ తన బొగ్గు ఉత్పత్తి అంశాన్ని పక్కన పెట్టి ప్రభుత్వ సూచనల మేరకు లాభాలే లక్ష్యంగా సోలార్, విండ్ పవర్, ఐరన్ ఓర్ ఉత్పత్తుల పట్ల దృష్టి పెట్టి ఇతర రాష్ట్రాల్లో పనిచేయడానికి ఆసక్తి చూపుతున్నదని దీంతో సింగరేణి ఉనికే ప్రశ్నార్థకంగా మారిందన్నారు. సంస్థలో ఎంతో కాలంగా పనిచేసి శ్రమించిన కార్మిక కుటుంబాలకు ఎటువంటి ప్రత్యామ్నాయం చూపించకుండా దౌర్జన్యంగా వెళ్ళ గొడుతున్నారని, ఇదేమైనా దిక్కులేని రాష్ట్రమా అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టు కార్మికుల వేతనాలు నికృష్టంగా ఉన్నాయని తెలిపారు సింగరేణిలో గత ప్రభుత్వం లాగే రాజకీయ జోక్యం పెరిగిపోయిందని తీవ్రంగా విమర్శించారు.అనంతరం సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ సింగరేణి నేడు త్రిశంకు స్వర్గంలో ఉన్నదని, అసలు దీనికి బాధ్యులు ఎవరూ లేని పరిస్థితి ఉన్నదని విమర్శించారు. సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కు ముందుగా అనే ఎక్స్టెన్షన్ ఇవ్వాల్సి ఉండగా గత రెండు నెలలుగా ఎక్స్టెన్షన్ రేపు రేపు అనుకుంటూ కాలయాపన చేశారని, డైరెక్టర్స్ గా ఉన్నవాళ్లకు ఎక్స్టెన్షన్ ఇవ్వలేదు, కొత్త వారికి ఇంటర్వ్యూ జరగలేదని, ఇవాళ సింగరేణిలో డైరెక్టర్ లేరని విమర్శించారు.దీంతో కార్మికుల సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని, ప్రొడక్షన్ కూడా సరిగా రావడం లేదన్నారు. దీనికి సరైన బాధ్యులు లేకపోవడంతో ఇబ్బందులు పడాల్సి వస్తున్నదన్నారు.వంద సంవత్సరాల సింగరేణి చరిత్రలో ఈ విధంగా డైరెక్టర్స్ లేకుండా సి అండ్ ఎండీకి ఎక్స్టెన్షన్ ముందే ఇవ్వకుండా జరిగిన పరిస్థితి ఏనాడు లేదన్నారు. కాబట్టి తక్షణమే దీనిని పరిష్కారం చేస్తేనే కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. సింగరేణి ఎన్నికలు జరిగి సంవత్సరం గావస్తున్నా గుర్తింపు కార్మిక సంఘంతో చైర్మన్ స్థాయి సమావేశం ఇంతవరకు జరగలేదన్నారు. ఎన్నికల కోడ్ పేరుతో కార్మిక సంక్షేమాన్ని విస్మరిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి కార్మికులకు సొంతింటి పథకానికి 200 గజాల స్థలం, రూ 25 లక్షలు వడ్డీ లేని బ్యాంకు రుణాలు ఇప్పిస్తే, కార్మికులకు క్వార్టర్స్ నిర్మించాల్సిన అవసరం ఉండదని తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికులకు కోల్ ఇండియాలో హై పవర్ వేతనాలు ఇస్తుంటే సింగరేణిలో వేతనాలు సరిగా ఇవ్వడం లేదన్నారు.కోడ్ ఆఫ్ డిసిప్లిన్ లేకుండా గుర్తింపు కార్మిక సంఘంతో సంప్రదింపులు లేకుండా యాజమాన్యం కేవలం ప్రభుత్వం సూచనలు మేరకే నడుచుకుంటున్నదని విమర్శించారు. గుర్తింపు కార్మిక సంఘంతో సింగరేణి సీఎండీ స్థాయి సమావేశం నిర్వహించకపోవడం, గుర్తింపు కార్మిక సంఘాన్ని పట్టించుకోకపోవడం దారుణమని, అలాంటప్పుడు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించడం ఎందుకని ప్రశ్నించారు.సింగరేణి యాజమాన్యం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక హక్కుల కోసం సంక్షేమం కోసం రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కేంద్ర కమిటీ నాయకులు, వివిధ బ్రాంచిల కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కె రాజ్ కుమార్, ఏం వెంకటస్వామి, మిర్యాల రంగయ్య, కె సారయ్య, వై వి రావు, మద్ది ఎల్లయ్య, బాజీ సైదా, వంగ వెంకట్, వై రాంగోపాల్, అక్బర్ అలీ, వి మల్లికార్జున్ రావు, రాజారత్నయ్య, జి వీరాస్వామి, రమణమూర్తి, నజీర్ అహ్మద్, పోశం రవీందర్, మల్లేష్ సుధాకర్, కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ ఆల్బెండజోల్ టాబ్లెట్ వేయాలి

### ఎన్ డి డి కార్యక్రమం అమలు పై మండల స్థాయి టాస్క్ ఫోర్స్ మీటింగ్



**కొత్తగూడెంమున్సిపాలిటీ, సూర్య(మేజర్ న్యూస్)–** కొత్తగూడెం మండల పరిధిలో గల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సఫాయ్ బస్తీ, రామవరం,పాత కొత్తగూడెం పిపి యూనిట్ సిబ్బందికి డాక్టర్ రాకేష్ ఆధ్వర్యంలో లైన్ డిపార్ట్మెంట్ వారికీ జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం అమలు చేయడంపై మండల స్థాయి టాస్క్ ఫోర్స్ మీటింగ్ కొత్తగూడెం మునిసిపల్ కార్యాలయంలో గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ పట్టణ పరిధిలో గల ప్రభుత్వ ప్రవేటు పాఠశాలలో చదువుతున్న పిల్లలకు, ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాల చదువుతున్న పిల్లలకు, 19 సంవత్సరాల వయసు గల కారికి నులిపురుగు నివారణ మాత్రలు ఆల్బెండజోల్ మాత్రలు తప్పకుండా వేయించవలెన్నారు. అపరిశుభ్రమైన పరిసరాలు, చేతుల శుభ్రం చేసుకోకపోవడం, మరుగుదొడ్లను వాడిన తర్వాత చేతులు కడుక్కోకపోవడం, కాళ్లకు చెప్పులు లేకుండా బహిరంగ ప్రదేశాలలో మలమూత్ర విసర్జన చేయడం, పిల్లలు మట్టిలో ఆడుకోవడం కాళ్లకు చిన్న చిన్న గాయాలు అవడం వలన మట్టి ద్వారా వ్యాపించే వ్యాధులు సాయిల్ ట్రాన్స్మిటెడ్ హెల్మింతిస్ కొంకి పురుగు,నులిపురుగు, బద్దె పురుగు, ఎలిక పాము, మొదలగు పరాన్న జీవులు మట్టి ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తాయన్నారు. మనము తీసుకునే ఆహారంలో ఎక్కువ భాగము పరానజీవులు తీసుకుని మనకు అనారోగ్యాన్ని కలిగిస్తాయని, ఎక్కువగా రక్తహీనత రావడం, చురుకుగా లేకపోవడం మగతగా ఉండడం, ఆహారం జీర్ణం కాకపోవడం తరచుగా కడుపులో నొప్పి రావడం మొదలగు ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఉండే వారికీ సంవత్సరానికి రెండు పర్యాయాలు ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని తెలిపారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు, స్కూలు టీచర్లు అందరూ భాగస్వాములు అవ్వాలని, అంగన్వాడి కేంద్రాలలో ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ ఆల్బెండజోల్ టాబ్లెట్లు వేయాలని తెలియజేశారు.ప్రతి ఒక్కరూ ఆల్బెండజోల్ టాబ్లెట్ వేసుకోవచ్చు అని తెలియజేశారు. మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా జరుగుతున్న స్పర్శ లెప్రసీ అవేర్నెస్ క్యాంపెయిన్ కార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞ చేసి తరువాత జిల్లా కలెక్టర్ సందేశము చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాకేష్ . డాక్టర్ రాము డాక్టర్ దుర్గ డాక్టర్ రిషిత ,శేషాంజన్ స్వామి కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ దయాల్ మండల విద్యాధికారి , రాంప్రసాద్ హెచ్ ఇ ఓ, కరుణేశ్వరి ,శ్రీనివాస్,శారదా అంగన్వాడీ సూపర్ వైజార్స్,ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.

# దశదినకర్మకు హాజరైన మాలమహానాడు నేతలు



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...

పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామానికి చెందిన మద్దెల నరసమ్మ ఇటీవల మృతి చెందింది. గురువారం మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి మేకతొట్టి కాంతయ్య, ఖమ్మం జిల్లా అధ్యక్షులు ముల్లగిరి కాంతారావు ఆమె దశదిన కర్మకు హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నరసమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జక్కంపూడి రాజేష్, మద్దెల పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# పంటల డిజిటల్ సర్వే త్వరగా పూర్తి కావాలి...

### -డి ఎ ఓ ధనసరి.పుల్లయ్య



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..

పంటలు డిజిటల్ సర్వే ను త్వరగా పూర్తి చేయాలని డి ఏ ఓ దనసరి.పుల్లయ్య అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు డిజిటల్ క్రాప్ బుకింగ్ సర్వేను చేపట్టారు.మండలంలోని చిన్నగోపతి గ్రామంలో ఏ ఈ ఓ నిర్వహిస్తున్న సర్వేను గురువారం డి ఎ ఓ ఆకస్మికంగా తనిఖీ చేసారు.పంటలు డిజిటల్ సర్వే ఎలా నమోదు చేస్తున్నారు, ఎ ఏ పంటల రైతులు పండిస్తున్నారు వివరాల్ని శ్రీనివాసరావు నీ అడిగి తెలుసుకున్నారు. క్రాప్ బుకింగ్ పారదర్శకంగా జరగాలి,రైతు పేరు కానీ,ఒక్క సర్వే నెంబర్ కూడ మిస్ కావద్దనీ జిల్లా లొ వున్నా అన్ని క్లస్టర్ లొ వున్నా ఏ ఈ ఓ లకు ఆదేశించారు.ఎండలు బాగా వున్నాయి కనుక అందరు ఉదయం 7 గంటల కల్లా పొలం లొ ఉంటే ఎక్కవ సర్వే చేయవచ్చు, మరియు అనుకున్న సమయాణికి జిల్లా మొత్తం సర్వే పూర్తి చేయలని,డిజిటల్ సర్వే పూర్తి అయ్యే వరకు ఎవరికి సెలవులు ఇవ్వబడవని తెలిపారు.సర్వే నిబద్దంగా జరగాలి,మండలవ్యవసాయాధికారులు పర్యవేక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ ఓ బాలాజీ, మరియు రైతులు పాల్గున్నారు.

# వైరా ట్రైనీ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన పవన్



వైరా టౌన్(సూర్య న్యూస్):-

స్థానిక పోలీస్ స్టేషన్ ట్రైనీ ఎస్సైగా వి.పవన్ బాధ్యతలు చేపట్టారు,భద్రాది కొత్తగూడెం జిల్లా మణుగూరు గ్రామం పివి కాలనీకి చెందిన పవన్.బాధ్యతలు చేపట్టిన అనంతరం టౌన్ లో ద్విచక్ర వాహన తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా లైసెన్స్ లేకుండా నెంబర్ ప్లేట్స్ లేకుండా హెల్మెంట్ లేకుండా డ్రైవ్ చేస్తున్న వారికి అవగాహన కల్పించి వారికి తగు సూచనలు ఇచ్చారు. యువత చాలామంది లైసెన్సు లేకుండా వాహనాలు అధిక స్పీడ్ తో నడుపుతూ ప్రమాదాలకు గురవుతున్నారని,ప్రమాదాలు గురి కాకుండా ఉండాలంటే లైసెన్స్ లేని వారికి వాహనాలు ఇవ్వకుండా ఉండాలని హెల్మెట్ లేకుండా వాహనాలను నడుపుతూ చరవాణిలో మాట్లాడడం సరైనది కాదని వీటివల్ల ప్రమాదాలు ఎక్కువగా అవుతున్నాయని ఆయన తెలిపారు.ప్రమాదాన్ని నివారించాలంటే తల్లిదండ్రులు తమ పిల్లలకు లైసెన్స్ లేని వారికి వాహనాలు ఇవ్వకూడదని లైసెన్స్ ఉన్నవారు హెల్మెట్ లేకుండా వాహనాలు నడపరాదని వాహనాలు నడిపేటప్పుడు సెల్ ఫోన్ మాట్లాడకూడదని ఇలాంటి కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే అధిక మొత్తంలోజరిగే ప్రమాదాన్ని నివారించవచ్చని ఆయన తెలిపారు.

# వైరా మున్సిపాలిటీ పరిధిలో నిర్బంధ పన్నుల వసూళ్లు ఆపాలి

### -మున్సిపాలిటీ పేరుతో వీలీన గ్రామాల పేదలకు పన్నుల భారం తగ్గించాలి.

### -స్థానిక మున్సిపాలిటీ కమీషనర్ కు వినతి పత్రం అందించిన సిపిఎం పార్టీ సభ్యులు



వైరా టౌన్ (సూర్య న్యూస్ ):-

స్థానిక మున్సిపాలిటీ చుట్టు ప్రక్కల ఉన్న ఐదు గ్రామాలు లాలాపురం, పల్లిపాడు, దుద్దెపూడి,సోమవరం గండగలపాడు గ్రామాలను మున్సిపాలిటీ పేరుతో వైరాలో కలపడం వల్ల పేద, మధ్యతరగతి ప్రజలకు పన్నుల భారం తగ్గించాలని ఇంటి గదులు,ఇంటి నిర్మాణ వైశాల్యంతో పని లేకుండా రెండు గదులు ఉన్న చిన్న, చిన్న ఇండ్లకు కూడా వేల రూపాయలు ఇంటి పన్ను వసూళ్ళ చేస్తున్నారని మున్సిపాలిటీ అధికారులు సర్వే చేసి ఇంటి పన్నులను తగ్గించాలని ,మున్సిపాలిటీ పరిధిలో అసంపూర్తిగా ఉన్న అంతర్గత రోడ్లు నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని, అలాగే ఖాళీ స్థలాల్లో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని, కెవిసియం కళాశాల వెనుక ఏరియాలో వీది లైట్లు ఎర్పాటు చేయాలని,మున్సిపాలిటీ కమీషనర్ వేణుకు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, నాయకులు మచ్చా మణి, పారుపల్లి కృష్ణారావు, మల్లేంపాటి రామారావు, కొంగర సుధాకర్ , ఎస్.కే నాగుల్ పాషా, గుమ్మా నరసింహారావు, కామినేని రవి, సంక్రాంతి పురుషోత్తం, కురుగుంట్ల శ్రీనివాసరావు, అమరనేని కృష్ణ, రుద్రాక్షుల నరశింహాచారి, పాపగంటి రాంబాబు, పాసంగులపాటి చలపతిరావు, మచ్చా కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సేవలు అభినందనీయం

### – ముస్లిం వివాహ కుటుంబానికి రైస్ వితరణ



కల్లూరు : సూర్య టౌన్ న్యూస్ ఫిబ్రవరి 6 :

పట్టణంలో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే దంపతుల ఆదేశాల మేరకు నిరు పేద ముస్లిమ్ కుటుంబానికి సహాయార్థం రైస్ ను జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు మండల యువ కాంగ్రెస్ పార్టీ నాయకులు యాసా శ్రీకాంత్ లు బియ్యం వితరణ చేశారు సుమారుగా 100 కేజీల బియ్యాన్ని వారు గురువారం నిరు పేద ముస్లిం వివాహ కుటుంబానికి అందజేశారు అందులో బాగంగా పసుమర్తి కి యాసా శ్రీ కాంత్ కు వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో పసుమర్తి చందద్రావు యసా శ్రీకాంత్ షేక్ బాజీ సత్యాల సాయి నంద కిషోర్ షేక్ రహమత్ సుబ్బారావు షేక్ ఇర్షాద్ షేక్ రజియా సుల్తానా సయ్యద్ హసేన షేక్ షకీల్ షేక్ అమేనా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఉమ్మడి జిల్లా ఇంటిలిజెన్స్ అధికారి



ఖమ్మం సూర్య బ్యూరో

ప్రాంతీయ ఇంటెలిజెన్స్ అధికారి (ఉమ్మడి ఖమ్మం జిల్లా) రామోజీ రమేష్, గురువారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇంటెలిజెన్స్ డిఎస్పీ యు. వెంకన్న బాబు, ఇన్స్పెక్టర్లు సిహెచ్. శ్రీనివాసరావు, ప్రసాద రావు, ఏ ఎస్సై శ్రీనివాసరావు లు వున్నారు.



# అదుపుతప్పి కాలువలో పడిన ట్రాక్టర్

### -మాజీ సర్పంచ్ కుమారుడు రవి మృతి





కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..

తన పొలానికి నీళ్ళు పెట్టేందుకు ట్రాక్టర్ పై వెళుతున్న క్రమంలో అదుపు తప్పి రాపల్లె మేజర్ కాలువలో బోల్తా పడింది ఈ దుర్ఘటనలో తడికమల్ల.రవి(30) అక్కడే మృతిచెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది .కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పెద్దగోపతి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ దానేలు కుమారుడు గ్రామానికి చెందిన ఓ రైతు పొలాన్ని కౌలికి చేస్తున్నాడని దానికి నీళ్ళు సరిపోవకపోవటంతో ప్రాంతం రైతు వద్ద వున్న జనరేటర్ తెచ్చుకునేందుకు మృతుడు రవి ట్రాకర్ మరియు సహాయం కోసం ఇద్దరి మనుష్యులను తీసుకొని రాపల్లె కాలువ మీదగా వెళుతున్నాడు.ఈ క్రమంలో ట్రాక్టర్ అదుపుతప్పి కాలువలో పడిపోవడంతో దాని టైర్ కింద రవి పడి అక్కడికక్కడే మృతిచెందాడు.కాలువలోకి దూకిన సహాయకులకు ఎటువంటి ప్రమాదం కాలేదు..

విషయం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర నాయకులు డాక్టర్ రామనాథం, మండలా ధ్యక్షులు తాత.సుధాకర్ ,వివిధ పార్టీలకు చెందిన నాయకులు రవి బౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.దేనెలు ను,కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఎస్సై సురాజ్ కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

# ప్రియుడి ఇంటి వద్ద ప్రియురాలు ధర్నా




పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...

నమ్మించి మోసం చేశాడని ప్రియుడి ఇంటి వద్ద ప్రియురాలు ఒంటరిగా ధర్నా చేపట్టింది. పెనుబల్లి మండలం మండల పాడు గ్రామంలో గడ్డం త్రివేణి అనే యువతి అదే గ్రామానికి చెందిన ఓరుగంటి గోపీచంద్ అనే యువకుడు ఏడు సంవత్సరాలగా తనను ప్రేమించి ప్రేమించి వదిలేశారని గోపీచంద్ ఇంటి వద్ద తనకు న్యాయం కావాలని నిరసన చేపట్టింది. ఆ సమయంలో ప్రియుడు గోపీచంద్ అతని కుటుంబం ఇంటికి తాళాలు వేసి వెళ్లిపోయారు. తాళాలు వేస్తున్న ఇంటి వద్దనే కూర్చుని ఆమె నిరసన చేపట్టింది.

# ప్రభుత్వం చేపట్టిన కులగణన తప్పులతడక

## – బిఆర్ఎస్ పార్టీ కార్మిక సంఘం నాయకులు బంధం నాగేశ్వరరావు



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన కులగణన మొత్తం తప్పులు తడకగా ఉందని బిఆర్ఎస్ పార్టీ కార్మిక సంఘం మండల నాయకులు బంధం నాగేశ్వరరావు అన్నారు. గురువారం ఆయన మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ... 2014 సంవత్సరంలో కెసిఆర్ ప్రభుత్వం సమగ్ర కుటుంబసర్వే పేరుతో చేసిన గణాంకాలకు నేడు రేవంత్ రెడ్డి నేతృత్వంలో నడుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన గణాంకాలకు పొంతన లేదని తెలిపారు. ఈ కులగణను తాము తిరస్కరి స్తున్నట్లు చెప్పారు. 2014 నుండి 2024 వరకు అగ్రకులాల జనాభా 5 శాతానికి పైగా జనాభా పెరిగినట్లు లెక్కలేసారని బీసీ జనాభాను మాత్రం 5 శాతం తగ్గినట్లు చూశారన్నారు. ఇది బీసీలను అణచివేసే కుట్ర అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమగ్ర కుటుంబ సర్వేలో 18 శాతం ఉన్న షెడ్యూల్ కులాల జనాభా నేడు జరిగిన 17% శాతంగా తగ్గిస్తూ తప్పుడు లెక్కలు చెప్పారన్నారు. అగ్రకులాల్లో సామాజికంగా, ఆర్థికం గా, రాజకీయంగా, విద్య, ఉపాధిపరంగా ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఏ విధంగా నష్టపోతున్నారో ఈ సర్వే తెలుప లేదని పేర్కొన్నారు. లోక్ సభ ప్రతిపక్షా నాయకుడు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూతూ మంత్రంగా సర్వే చేపట్టి 80 శాతం ఉన్న బహుజనులకు అన్యాయం చేశారని తెలిపారు. ఈ డబ్ల్యు ఎస్ రిజర్వేషన్ల 10 శాతం తెచ్చుకున్నారని ఏడు శాతం ఉన్న జనాభాకు ఈడబ్ల్యూఎస్ 10% రిజర్వేషన్ ఎట్లా వర్తిస్తాయో ప్రజలు కుట్రలను గుర్తించాలన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం

## – బీసీ రిజర్వేషన్ల పట్ల హర్షం





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
మండల కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం, పుష్పాభిషేకాలు నిర్వహించారు. అసెంబ్లీ సాక్షిగా పిసిలకు కాంగ్రెస్ పార్టీ తరపున 42 శాతం రిజర్వేషన్ ప్రకటించిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీలో హర్షం వ్యక్తం చేశారు. వియ్యం బంజర రింగ్ సెంటర్లో గాంధీ విగ్రహం వద్ద పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు అధ్యక్షతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి, మంత్రులు పొంగులేటి, తుమ్మల, శాసనసభ్యులు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ల చిత్రపటాలకు పాలాభిషేకం పుష్పాభిషేకం చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జేజేలు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరావు, సోమరాజు సీతారామారావు, రాజబోయిన కోటేశ్వరావు, చీకటి రామారావు, కిసరి శ్రీనివాస్ రెడ్డి, చీకటి చిన్న నరసింహారావు, గూడూరు మాధవరెడ్డి, ఈద కమలాకర్, మోరంపూడి బాబురావు, మేకతొట్టి కాంతయ్య, పిల్లి నవజీవన్, మిట్టపల్లి కిరణ్ కుమార్, గోగినేని రమేష్, భుఖ్య ప్రసాద్, వంగ నిరంజన్ గౌడ్, గద్దె శీను, ఐలూరు వెంకటేశ్వర్ రెడ్డి, కావిటి శ్రీను, మామిళ్ళ సత్యనారాయణ, బల్లి కాసులు, ఆదినారాయణ, వంగా వెంకటేశ్వర్లు, షేక్ బాషా,కర్రి కమలాకర్, కర్రీ సదా, వేముల కృష్ణయ్య, వీరబోయిన ప్రకాష్, దూదిపాల ప్రసాద్, చిలుకూరు వెంకటేశ్వరరావు, గోదా చెన్నారావు, సురేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బీసీ ప్రజానీకం సంతోషంగా ఉంది


## –బిఆర్ఎస్‌ను బీసీ సమాజం క్షమించదు

## –జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్...**
గడిచిన 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలన లో బీసీలను అణిచివేసిన విధానాన్ని బీసీ సమాజం మరిచిపోదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్ అన్నారు. గురువారం నాడు స్థానిక సత్తుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ..ఇటీవల కాంగ్రెస్ పార్టీ కులగణన ను అసెంబ్లీలో ఆమోదించటంతో యావత్ తెలంగాణ బీసీ ప్రజానీకం సంతోషంగా ఉందనిఅన్నారు. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కులాలవారీగా జనాభా లెక్కలను తీయటం సంతోషకరమని ఆయన అన్నారు. అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తానని చెప్పటం శుభ పరిణామం అని అన్నారు. ఆర్థికంగా విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో బీసీలు వెనుకబడి ఉన్నారని కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల రిజర్వేషన్లను 34 శాతానికి పెంచిందని తెలిపారు. క గత బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీలను అణిచివేసే కుట్రలో భాగంగా 34 శాతం ఉన్న రిజర్వేషన్లు 21 శాతానికి తగ్గించిందని ఆయన మండిపడ్డారు. బలహీన వర్గాల ఉన్నత కోసం కాంగ్రెస్ పార్టీ ఆలోచన చేస్తుందని రాష్ట్రంలో బిఆర్ఎస్, బిజెపిలు మాత్రం దాన్ని అడ్డుకునేటువంటి ప్రయత్నం చేస్తా ఉన్నాయని ఆరోపించారు.ఎన్నడు బీసీల గురించి మాట్లాడినటువంటి కల్వకుంట్ల కవిత కూడా బీసీల ఆర్థిక స్థితిగతులపై ఆర్టికల్స్ రాయటం హాస్యాస్పదమని శ్రీనివాస్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42శాతం రాజకీయ రిజర్వేషన్ అందిస్తానన్నందుకు కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ దూదిపాల రాంబాబు, కంటే నాగలక్ష్మి,కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి టౌన్ అధ్యక్షులు గాదె చెన్నారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లగుల్ల నరసింహారావు, సీనియర్ బీసీ సంఘ నాయకులు వినుకొండ కృష్ణ, సుబ్బారావు, రజక సంఘం సత్తుపల్లి టౌన్ అధ్యక్షులు వీరివాడ నాగభూషణం ఎన్ ఐ ఎస్ యు విద్యార్థి సంఘం నియోజకవర్గ అధ్యక్షులు అరవపల్లి సందీప్, హాయ్ యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గణేష్, మానుకోట ప్రసాద్, దుస్తా వెంకటేశ్వర్లు, పాపారావులతో పాటు గా పెద్ద సంఖ్యలో బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# నిర్మాణ సామాగ్రి కాలవలో వేసినందుకు జరిమానా





**సూర్య ప్రతినిధి ఖమ్మం**
ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని వైరా రోడ్డు, స్టేషన్ రోడ్డు నందు నిర్మాణ మెటీరియల్ కాలువలో వేయటం వల్ల కాలువలోంచి నీరు వెళ్లకుండా అగతున్నందున ఆ రెండు ఇండ్ల యజమానులకు అసిస్టెంట్ కమిషనర్ అహ్మద్ షఫీ ఉల్లా మున్సిపల్ అధికారులు గురువారం ఒక్కొక్కరికి 2000 చొప్పున మొత్తం 4000 రూపాయలు జరిమానా విధించడం జరిగినది. 4వ డివిజన్లో నిర్మిస్తున్నటు వంటి యూపీహెచ్‌సి భవన నిర్మాణ పనులను ఈ ఈ డిఈ లు పరిశీలించడం జరిగినది అక్కడ పనులు ఎంతవరకు వచ్చాయి, నాణ్యతలపై వారు ఆరా తీశారు.

# అక్రమ పిడిఎస్ రైస్ పై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

## –17 క్వింటాళ్ల అక్రమ పిడిఎస్ రైస్ పట్టివేత



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
అక్రమ పిడిఎస్ రైస్ పై టాస్క్ ఫోర్స్ దాడి చేశారు. పల్లి మండలం లంకపల్లి గ్రామంలో పేదల బియ్యం పిడిఎస్ రైస్ అక్రమంగా నిల్వ ఉంచారని సమాచారంతో బుధవారం ధరా ఉపేందర్ ఇంటిలో దాడి చేసి 17 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకుని సీజ్ చేశారు. సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి ఏఎస్ఐ సత్యనారాయణ విచారణ చేపట్టారు.

# పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి ఏఐటీయూసీ




**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఫిబ్రవరి 6 :**
ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులకు గత నాలుగు నెలలుగా పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ఆసుపత్రి కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించి తెలంగాణ వైద్య విధాన పరిషత్ వైద్యశాల నందు హెడ్ నర్స్ రమాదేవి, యు డి సి మధులకు ,వినతి పత్రం అందజేశారు .ఆసుపత్రి కార్మికుల గౌరవాధ్యక్షులు జిల్లా ఏఐటీయూసీ ఉపాధ్యక్షులు వేము రాంబాబు మాట్లాడుతూ నాలుగు నెలలు గడుస్తున్న తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో నాలుగు నెలల నుంచి వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారని కార్మికులందరూ పేద కుటుంబాలకు సంబంధించిన కార్మికులు ఉన్నందున జీతాలు రాకపోవడంతో కుటుంబాలు నిర్వహణ భారంగా మారాయని ఈ విషయమై కాంట్రాక్టర్ ను అడగగా మాకు ఏడు నెలలుగా బిల్లులు రావడంలేదని సమాధానమిస్తూ దాటవేస్తున్నారని పెండింగ్ వేతనాలు ఇచ్చేవరకు ప్రతిరోజు గంట పాటు నిరసన కార్యక్రమం చేపడతామని అప్పటికి వేతనాలు ఇవ్వనిచో విధులు నిర్వహణ చేయలేమని పేర్కొన్నారు ప్రతినెల 5వ తేదీలోపు వేతనాలు తప్పనిసరిగా చెల్లించాలని కోరుతూ కార్మికులు వినతిపత్రం అందించారు .ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల నాయకులు దామాల దయాకర్ రావు, కార్మికులు వంశి ,సురేంద్ర, వి. నాగమణి ,కోటేశ్వరి, బి. నాగమణి, లక్ష్మీ ప్రసన్న లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# క్రీడల్లో అద్భుత ప్రదర్శన కనబరుస్తున్న విద్యార్థినులకు అభినందనలు.....

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## -సీఎం కప్ ఫుట్ బాల్ పోటీ విజేతలను అభినందించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
క్రీడల్లో అద్భుత ప్రదర్శన కనబరుస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేకంగా అభినంది ంచారు. గురువారం జిల్లా కలెక్టర్ ను, కలెక్టరేట్ లో సీఎం కప్ ఫుట్ బాల్ పోటీలలో విజేతలైన వివిపాలెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు కలిసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినులు సీఎం కప్ ఫుట్ బాల్ పోటీలో విజయం సాధించడం, ఖేలో ఇండియా స్థాయిలో అండర్ 13,15,17 గ్రూప్ లలో రన్నర్స్ గా నిలవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని విజయం సాధించేలా తీర్చిదిద్దిన టీమ్ కోచ్ మాధురికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో జరిగే అనేక పోటిలలో సైతం రాణించి మంచి ఫలితాలు సాధించాలని, క్రీడాకారులకూ అవసరమైన వసతులు, సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం పూర్తి చర్యలు తీసుకుం టుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్ ఆదర్శ కుమార్, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

## - యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్ళకుంట

**కల్లూరు, ఫిబ్రవరి06((సూర్య న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగణలో భాగంగా బీసీ రిజర్వేషన్లు 46% ప్రకటించిన సందర్భంగా కల్లూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్ళకుంట నరసింహారావు ఆధ్వర్యంలో కల్లూరు ప్రధాన సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి పాలాభిషేకం, పుష్పాభిషేకం ఘనంగా చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా దేవి ప్రభాకర్ చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల పార్టీ అని కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి అభివృద్ధి ,సంక్షేమ పథకాలు అందుతాయని అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చిందని ఇది శుభపరిణామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే వెనకడుగు వేయదని, ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని కోరారు. రాష్టం లో బీసీ లకు అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సహకారంతో నియోజకవర్గం లో బీసీలకు అన్ని రకాలుగా సముచిత స్థానం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్కినేని కృష్ణ, ఏనుగు సత్యంబాబు, భాగం ప్రభాకర్ చౌదరి,



చెన్నూరు కెవిఆర్, బీసీ సంఘం నాయకులు ఎనుముల రాము యాదవ్ ,బొల్లం రామారావు, బొల్లం శంకర్, పెదపోయిన రామ నరసింహారావు, పొన్నూరు వెంకటేశ్వరరావు, పరిమి భరత్, బొడ్డు కృష్ణ,తోట సుబ్బారావు, కుంచాల గురవయ్య, మట్ట రామకృష్ణ,నాయకులు బైర్ల కాంతారావు,దారా రంగా తదితరులు పాల్గొన్నారు.

# నులి పురుగుల నివారణే ధ్యేయం

**1బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
పిల్లల ఆరోగ్యం పై దుష్ప్రభావం చూపే నులిపురుగుల నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయనున్నట్లు మండల తహసిల్దార్ ఎ. పున్నంచందర్, ఎంపీడీవో ఆర్ రమాదేవి లు అన్నారు. ఈ నెల 10న జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని వైద్యారోగ్య, విద్యా శాఖ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసేలా ఘనంగా నిర్వహించారు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఆ విభాగాల అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు అంగన్వాడీ కేంద్రాల్లో 1 నుండి 19 ఏళ్ల పిల్లలు విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రం ఉచితంగా అందజేయాలని ఒకటి నుంచి రెండేళ్ల వయసు ఉన్న పిల్లలకు సగం మాత్రమే నీటిలో కరిగించి తాగించాలని, రెండు నుంచి మూడు ఏళ్ల పిల్లలకు పూర్తి మాత్రను నీటిలో కరిగించి ఇవాలన్నారు 3 నుంచి 19 వయసు గల వారు పూర్తి మాత్రను చప్పరించి తీసుకోవాలన్నారు. మధ్యాహ్నం





భోజనం చేసిన అరగంట తర్వాత మాత్రలు వేయాలని స్పష్టం చేశారు. ఈ మాత్రను చప్పరించడం వల్ల ఎటువంటి దుష్పరిణా మాలు ఉండవని మండల వైద్యాధికారి డాక్టర్ వేముల స్రవంతి తెలిపారు. మండ లంలో ఒకటి నుంచి 19 సంవత్సరాలు లోపు గల 6975 మంది విద్యార్థులకు 400 ఎంజి మాత్రలను నులిపురుగుల నివారణ కోసం అధికారులు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈనెల 10న మాత్రను వేసుకోకపోతే తిరిగి 17న అందజేస్తామన్నారు. సంబంధిత అధికారు లు సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, మండల పంచాయతీరాజ్ పర్యవేక్షణ అధికారి వ్యాకరణం వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి ఇన్చార్జి సిహెచ్ఓ దానయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్లు రమాదేవి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌కు ఉత్తమ గార్డెనింగ్ అవార్డు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



రాష్ట్ర ఉద్యాన శాఖ ఈ నెల 4న నిర్వహించిన గార్డెనింగ్ ఫెస్టివల్ లో ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ఉత్తమ గార్డెనింగ్ అవార్డ్ ను అందుకుంది. అట్టి అవార్డ్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జిల్లా ఉద్యానవ అధికారి ఎం.వి. మధుసూదన్ కు గురువారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో అందజేశారు. ఈ సందర్భంగా సెరికల్చర్ డిడి ముత్యాల రావు, ఉద్యాన సాంకేతిక అధికారిణి వి. అనితశ్రీ, ఉద్యాన అధికారిణి సి. అపర్ణ, సిబ్బంది హసీనా తదితరులు ఉన్నారు.

# అక్రమంగా పశువులను తరలిస్తున్న వాహనం పట్టివేత

**కల్లూరు ఫిబ్రవరి 6(సూర్య న్యూస్):**



ప్రధాన రహదారి పై వెళుతున్న అశోక్ లేలాండ్ (ఏ పి 39 వి 7599) వాహనంలో పశువులను అక్రమంగా తరలిస్తున్నారని విశ్వస నీయ సమాచారం మేరకు తెలుసుకున్న స్థానిక యస్ ఐ హరిత ప్రధాన రహదారిపై తనిఖీ నిర్వహించగా రాజమండ్రి కి చెందిన నమ్మి మణికంఠ స్వామి, అందే నాగేశ్వరావు అనే ఇద్దరు వ్యక్తులు 19 పశు వులను అక్రమంగా తరలిస్తూ పట్టుబడ్డారు. రాజమండ్రి నుండి హైద రాబాదుకు తరలిస్తున్నట్లు వారు తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేయడం జరిగిందని ఆమె తెలిపారు. అనంతరం పశు వులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ గోశాలకు తరలించారు.

# పిహెచ్సిలో గర్భిణీ స్త్రీలకు ఆహారం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



పెనుబల్లి మండలం లంకాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి గురువారం మండల పరిధిలోని గర్భిణీ స్త్రీలకు నిర్వహించే వైద్య పరీక్షలకు నిమిత్తం వచ్చే గర్భిణీలకు వీఎం.బంజర గ్రామానికిచెందిన చిట్లూరి సత్యనారాయణ ఆహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మందడపు అశోక్ కుమార్, లంకాసాగర్ వైద్యురాలు డాక్టర్ సౌమ్య, డాక్టర్ ధరణి, సిహెచ్ఓ పూలమ్మ, ఎంపి హెచ్ ఈ ఓ శ్రీనివాస్, పి హెచ్ ఎన్ సుగుణ దేవి ఫార్మసిస్ట్ కృష్ణవేణి, ఎల్ టి కిరణ్, శ్రీనివాస్ ఎం పి హెచ్ ఎ కరీం, ఎంపీహెచ్ వరలక్ష్మి, శాంతమ్మ, కుమారి ఆశా వర్కర్స్ కవిత తదితరులు పాల్గొని ఆహారదాతకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కలకోటలో పట్టపగలు చోరీ

## -రూ. 2లక్షలు నగదు, జత పట్టీలు దోపిడీ,-పోలీస్ స్టేషన్ లో భాదితుడు ఫిర్యాదు

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):** మండల పరిధిలోని కలకోట గ్రామంలో గురువారం గుర్తు తెలియని అగంతకులు పట్టపగలే చోరీకి పాల్పడ్డారు. పంట అమ్మిన డబ్బును కౌలుదారులకు ఇచ్చేందుకు ఇంట్లో ఉంచిన నగదును దొంగలు దోపిడీ చేయడంతో లబోదిబో మన్నాడు. బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన ఇజ్జగాని కొండలరావు తనకున్న భూమితో పాటు ఐదు ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని వరి పంటను సాగు చేశాడు. వడ్లు అమ్మగా వచ్చిన డబ్బును కౌలు కట్టేందుకు బీరువాలో దాచాడు. కుటుంబ సభ్యు లు ఇంటికి తాళం వేసి కొణిజర్ల మండలం పెద్దగోపతిలో తమ బంధువుల ఇంట్లో జరిగే శుభకార్యానికి వెళ్లారు. గ్రామంలో కొందరు అపరిచిత వ్యక్తులు యాచకుడు, కార్డులు పంచేందుకు వచ్చామని వేషా లలో అనుమానాస్పదంగా సంచరిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. పట పగలు అందరూ పనులకు వెళ్లడంతో పాటు ఇంటికి తాళం వేసి ఉండటంతో ఇదే అదునుగా భావించిన అగంతకులు తాళం పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించారు. బీరువా తాళం పగలగొట్టి అందులో దాచిన రూ.2 లక్షల నగదు, జత పట్టీలు ఎత్తుకెళ్లారని బాధితులు వాపోయా రు. ఈ ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశానని తెలిపారు.

### పబ్లిక్ ప్రాసిక్యూటర్లను, కోర్టు డ్యూటీ కానిస్టేబుళ్లను

# ఘనంగా సన్మానించిన పోలీస్ కమిషనర్





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
కీలకమైన రెండు వేర్వేరు హత్య కేసులోని నిందుతులు చేసిన నేరం నుండి తప్పించుకోకుండా ప్రాసిక్యూషన్ తరపున వాదించి నిందుతులకు శిక్ష పడేలా చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ ఏ.శంకర్ (జిల్లా కోర్టు) బి.కృష్ణమోహన్ (ఎస్సీ ఎస్టీ కోర్టు) ముదిగొండ, తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ల కోర్టు డ్యూటీ కానిస్టేబుళ్లు అదనారయణ, భద్రాజీ, హోంగార్డు యూసుఫ్ లను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఘనంగా సన్మానించారు. బార్య హత్య కేసులో ముదిగొండ మండలం బాకాపురం తండాకు చెందిన సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ తేజావత్ ఉపేందర్ నాయక్, అతడి తల్లి పద్మకు జీవిత ఖైదు విధిస్తూ ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె. రాజగోపాల్ బుధవారం తీర్పు వెల్లడించారు. అదేవిధంగా తిరుమలాయపాలెం మండలం చంద్రుతండాలో భూమి గొడవలు, పాత కక్షల నేపథ్యంలో మద్యంలో విషం కలిపి ముగ్గురిని హత్యచేసిన కేసులో తిరుమలాయపాలెం మండలం చంద్రుతండాకు చెందిన బోడ చిన్నాకు జీవితఖైదు విధిస్తూ ఖమ్మం మూడో అదనపు సెషన్స్ కోర్టు జడ్జి డి.రాంప్రసాదరావు మంగళవారం తీర్పు చెప్పారు. ఈ నేపథ్యంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, కోర్టు డ్యూటీ కానిస్టేబుళ్లను పోలీస్ కమిషనర్ ఘనంగా సన్మానించి అభినందించారు. భవిష్యత్తులో కేసుల నుండి నిందుతులు తప్పించుకోకుండా ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని అకాంక్షించారు. కార్యక్రమంలో ట్రైనీ ఐపిఎస్ అధికారి రుత్విక్ సాయి, రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, ముదిగొండ సిఐ మురళీ, కూసుమంచి సిఐ సంజీవ్, ఎస్సై జగదీశ్ పాల్గొన్నారు.

# తునికాకు టెండర్లు పిలిచి ప్రూనింగ్ పనులు చేపట్టాలి

### –సిపిఐ డివిజన్ కార్యదర్శి కల్లూరి



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–**
భద్రాచలం ఏజెన్సీలో తుని కాకు టెండర్లు పిలిచి ప్రూనింగ్ పనులు వెంటనే చేపట్టాలని సిపిఐ డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్ అధ్యక్షతన జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజనుల రెండవ పంటైన తునికాకు సేకరణ ఈ ప్రాంత ఆదివాసీలకు ఆదాయాన్ని సమకూరుస్తు ందని, పిల్లాపాపలతో అడవి బిడ్డలు తునికాకు సేకరించుకొని ఆదాయాన్ని వెనకేసుకుంటారని అన్నారు. అలాంటి తునకాకు సేకరణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నేటికి కూడా టెండర్లు పిలవలేదని, ఇప్పటికైనా టెండర్లు పిలిచి అదును దాటకముందే ప్రూనింగ్ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో అత్యంత నాణ్య మైన తులికాకు లభ్యమవుతుందని,పనులు ఆలస్యం కావడం వలన నాణ్యత తగ్గుతుందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తునికాకు సేకరణ పై దృష్టి సారించి టెండర్లు పిలిచి వెంటనే ప్రూనింగ్ పనులు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మా రెడ్డి శివాజీ, సీతారామరాజు, వెంకన్న, రామారావు పాల్గొన్నారు.

---

# రైతన్నలను మోసగించిన నాయకునికి వత్తాసు పలకడం విడ్డూరం

### – విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నేతలు



**ఇల్లెందు,సూర్య (మేజర్ న్యూస్) –**
ఆరు గాలం కష్టపడి పంటలు పండించే రైతన్నలను మోసగించిన టిఆర్ఎస్ నాయకునికి ఆ పార్టీ నేతలు వత్తాసు పలకడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించారు. స్థానిక ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నేతలు మాట్లాడారు. ఆరు కాలం కష్టపడి పంటలు పండించుకునే రైతులకు నకిలీ విత్తనాలను సరఫరా చేసి మోసగించిన టేకులపల్లి టిఆర్ఎస్ పార్టీ నాయకుడు ,బేతంపూడి సొసైటీ అధ్యక్షులైన లక్కీ నేని సురేందర్ ను పోలీసులు అరెస్టు చేసి విచారణకు తీసుకువెళ్లారని, దీంతో రెచ్చిపోయిన టిఆర్ఎస్ పార్టీ నేతలు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోరం కనకయ్యనే అరెస్టు చేంచాడని ఆరోపణలు చేయడం సరికాదని వారన్నారు. గతంలో నేర,చరిత్రకలిగిన లక్కినేని తన స్వార్థ ప్రయోజనాల కోసం రోజుకొక పార్టీ మారుతూ ప్రజలను భయకంపితులను చేస్తున్నారని వారు ఆరోపించారు. మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో తన నియోజకవర్గంలో అక్రమ ఇసుక ర్యాంపుల ద్వారా కోట్లాది రూపాయలను వెనకేసుకున్నారని వారు ఆరోపించారు. శాసన సభ. ఎన్నికల్లో 57 వేల ఓట్ల మెజారిటీ తో గెలుపొందిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం పై ఆరోపణలు చేయడం మానుకోవాలని వారు హితవు పలికారు. ఇప్పటికైనా నియోజకవర్గ ప్రజల తీర్పును శిరసావహిస్తూ గోబెల్స్ ప్రచారానికి అడ్డుకట్ట వేయాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చడానికి కృషి చేస్తూనే ఉందని,అందులో భాగంగానే ఇప్పటివరకు 6 గ్యారంటీలలో విజయవంతంగా పూర్తి చేసామని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఇల్లందు పిఎసిఎస్ అధ్యక్షులు మెట్టెల కృష్ణ, ఇల్లందు మండలం కాంగ్రెస్ అధ్యక్షులు పులి సైదులు, పట్టణ అధ్యక్షులు దొడ్డదానియల్,మాజీ మున్సిపల్ చైర్మన్ అనసూర్య, ఇల్లందు టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి, జిల్లా నాయకులు మడుగు సాంబ మూర్తి ,పట్టణ మహిళా సంఘం అధ్యక్షురాలు గాడి పెల్లి స్వరూప, నాయకులు లక్ష్మి, చెంచమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆటల పోటీలు

### – విజేతలకు బహుమతి ప్రధానం.






**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–**
నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ ఖమ్మం వారి సహకారంతో, భద్రాద్రి యువసేన వాలంటరీ సర్వీస్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ లో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచలో ఆటల పోటీలు నిర్వహించారు. మహిళలకు కబడ్డీ, షటిల్, రన్నింగ్, పురుషులకు వాలీబాల్,రన్నింగ్, షటిల్ నిర్వహించి విజేతలకు ప్రథమ, ద్వితీయ బహుమతులతో పాటు మెడల్స్, సర్టిఫికెట్, క్రీడా సామాగ్రిలు అందజేసారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పద్మ, భద్రాద్రి యువసేన వాలంటరీ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు బానోత్ వెంకట్ రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా ఓలంపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గంగిరెడ్డి యుగేందర్ రెడ్డి, జె అబ్రహం, భద్రాద్రి యువ సేన ఫౌండర్ భూక్యా వెంకటేశ్వర రావ్,ఎ వెంకటేశ్వర్లు రిటైర్డ్ ఏకెనామిక్స్ ప్రొఫెసర్, పి శ్రీనివాస్ రావ్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలి- న్యూ డెమోక్రసీ..




**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–**
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఇచ్చిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి షేక్ ఉమర్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని బుచ్చనగూడెం గ్రామంలో గురువారం న్యూ డెమోక్రసీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలా అమల్లో విఫలమైందని, మహిళకు బస్సు పథకం తప్ప మిగతావన్నీ చేయడం లేదని విమర్శించారు. రైతుల రుణమాఫీ అసంపూర్తిగా జరిగిందని, ఇందిరమ్మ ఇల్లు పేదవాళ్ళకి రాలేదని, ఎన్నికల మొత్తం 420 హామీలు ఇచ్చి అమలులో మాత్రం శూన్యం చూపించారని, వెంటనే ఇచ్చిన 420 హామీలను అమలు చేసి ప్రజల మననలు పొందాలని సూచించారు. ఈనెల 20వ తేదీన హైదరాబాదులో ప్రజా సమస్యల కోసం జరిగే ప్రజా ప్రదర్శనలో మండలంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొండ్రు ధర్మరాజు, కేసరి రామారావు, గడ్డం కృష్ణయ్య, సంగీతరావు, వెంకటేశ్వర్లు, కారం వెంకటేశ్వర్లు, శివ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం



**కల్లూరు ఫిబ్రవరి 06(సూర్య న్యూస్):**
మండలంలో మరమ్మతుల కారణముగా శుక్రవారం విద్యుత్‌ను నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ శాఖ అధికారి ఆరే వెంకట్ తెలిపారు.
శుక్రవారం మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 6:00 వరకు ఉంటు ందని అన్నారు. పట్టణంలోని బాలవిద్యానికేతన్ స్కూల్ రోడ్, మసీదు రోడ్డు, ఎల్లంకి ఎస్టేట్ నందు విధుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించగలరని కోరారు.

# ముఖ్యమంత్రి చిత్ర పటా నికి పాలాభిషేకం

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

కొత్త లింగాల క్రాస్ రోడ్ లోమాజీ మంత్రివర్యులు కీర్తిశేషులు రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి గారి విగ్రహం సెంటర్లో మండల ఎస్సీ సెల్, బీసీ సెల్ ఆధ్వర్యంలో, ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారి క్యాబినెట్ కు పాలాభిషేకం నిర్వహించిన మండల కాంగ్రెస్ కమిటీ ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా మొట్టమొదటిసారిగా అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే సామాజిక ఆర్థిక కులగణన ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్వహించి అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి తీర్మానించినందుకు, అలాగే ఎన్నో సంవత్సరం నుండి ఎస్సీ వర్గీకరణ బిల్లు చేయకుండా బిజెపి, బి ఆర్ఎస్ దొంగ డ్రామాలకు తెర తీస్తూ, ఎంతో సాహసోపేతంగా అసెంబ్లీలో, ఏకగ్రీవంగా తీర్మానం చేసినందుకు రేవంత్ రెడ్డి గారి ప్రజా పాలన క్యాబినెట్ మొత్తానికి కృతజ్ఞతలు పూర్వకంగా బీసీ సోదరులు, ఎస్సీ సోదరులు అందరూ ఎంతో సంతోషంగా వారికి ధన్యవాదములు తెలుపుతూ వారికిపాలాభిషేకం నిర్వహించి అనంతరం స్వీట్లు తినిపించి, బాణాసంచ కాల్చి సంబరాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజలనరసింహారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మలపాటి సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్ బాబు మండల కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షు లు రె డబోతు గోపిరెడ్డి మండల ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రాయ భారపుకవిరాజు, మండల యూత్



కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దొడ్ల వేణు మండల బీసీ సెల్ అధ్యక్షులు చల్ల మల్లయ్య, కామేపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, కొండాయిగూడెంసొసైటీ చైర్మన్ ధనియాకులహనుమంతరావు ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోతు భావుసింగ్, మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ధరావత్ అనురాధ, ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాలోత్ ప్రేమ్ కుమార్, మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, బొడ్డు లక్ష్మీనారాయణ మండల నాయకులు, అన్ని గ్రామాల గ్రామ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, అన్ని గ్రామాల బీసీ సెల్ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, మాజీ పార్టీ ప్రజా ప్రతినిధులు, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మండల మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యాదవుల ఐక్యంగా ఉంటేనే సమస్యలు పరిష్కారమవుతాయి

## – పాలేరు నియోజకవర్గ సమావేశంలో అఖిల భారత యాదవ మహాసభ నాయకులు

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**





యాదవులు ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని, సమస్యలను పరిష్కరించుకోవాలని, కావాలని తమ వ్యక్తిగత స్వార్థం కోసం యాదవులను వాడుకోవద్దని, మనమంతా ఐక్యంగా ఉంటేనే రాజకీయాలు మన దగ్గరకు వస్తాయని, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, ముఖ్య అతిథులు అఖిల భారత యాదవ మహాసభ సూర్యపేట జిల్లా అధ్యక్షులు మర్యాద సైదులుయాదవ్.టీపీసీసీ మెంబర్లు నాగ సీతారాములు, యాదవ్ పుచ్చకాయల వీరభద్రం యాదవ్డా: వాకదాని పుల్లారావు, . .లింగమంతుల పెద్దగట్టు జాతర అధ్యక్షులు పోలేపల్లి నరసయ్య పేర్కొన్నారు. అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో కూసుమంచిలో పాలేరు నియోజకవర్గస్థాయి సమావేశం జరిగింది. వందలాదిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ వందేళ్ళ చరిత్ర కలిగిన అఖిల భారత యాదవ మహాసభ నీడన ఉత్తర భారత దేశంలో యాదవులు ముఖ్యమంత్రులుగా, కేంద్ర మంత్రులుగా, ఎంపీలుగా పనిచేశారని, ప్రస్తుతం దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తున్నారని, యాదవ మహాసభ చేపట్టిన కార్యక్రమం ద్వారానే 1992 -93 లో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో గొర్రెల సంఘాలు ఏర్పడ్డాయని, 2006లో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ఫెడరేషన్ ఏర్పాటయిందని, గత ప్రభుత్వం గొర్రెలకు డీడీలు కట్టించుకుని గొర్రెలు ఇవ్వకుండా మోసం చేసిందని, అవినీతి అధికారులను అడ్డుపెట్టుకొని ప్రభుత్వమే మోసం చేయించిందని ఆరోపించారు. అప్పుడు అడగలేని కొందరు పెద్దలు తమ వ్యక్తిగత స్వలాభం కోసం యాదవులను అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని, అవి మానుకోవాల్సిందిగా హితవు పలికారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎక్కడ యాదవులు పోటీ చేసినా, ఐక్యంగా ఇతర బీసీ వర్గాలను కలుపుకొని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. గొర్రెల పెంపకం దారుల యాదవుల సమస్యలపై అనేకసార్లు మంత్రులకు విన్నవించడం జరిగిందని, భవిష్యత్తులో భారీ కార్యక్రమం చేపట్టి మన డిమాండ్లను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లాల్సిందిగా వక్తలు పిలుపునిచ్చారు. ఎన్సీడీసీ స్కీమును పునరుద్ధరించాలని, ఎన్ఎల్ఎం స్కీం లో బ్యాంకు గ్యారంటీ లేకుండా గొర్రెల పెంపకం దారులకు రుణాలు మంజూరు చేయాలని, మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా కాంగ్రెస్ పార్టీ యాదవులకు నిధులు మంజూరు చేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సముచితమైన ప్రాధాన్యత నివ్వాలని, ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరికి 10 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సమావేశం అనంతరం అఖిల భారత యాదవ మహాసభ కూసుమంచి మండల అధ్యక్షులు, కార్యదర్శులుగా భారీ నాగేశ్వరరావు, కాకర్ల రాము, నేలకొండపల్లి మండలం మల్లెబోయిన శ్రీనివాస్ , మన్నె కృష్ణ, ఖమ్మం రూరల్ మండలం నడికొప్పుల గోపరాజును నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొదిలి సతీష, డిసిసిబి డైరెక్టర్ నూకల సైదులు యాదవ్, జిల్లా మహిళా కార్యదర్శి కనక బండి విజయలక్ష్మి గొర్రెల సంఘం అధ్యక్షులు సోమనబోయిన లింగయ్య యాదవ్, మొ రిమేకల కోటయ్య, చేతుల నాగేశ్వరరావు భారీ సురేష్. పుట్ట ఉపేందర్. సత్తి వెంకన్న.చంద్రకాని రమణ,లిక్కి కృష్ణారావు యాదవ్, మారుతి ఎట్టయ్య, శీలం రవి, చెన్ను వెంకటరమణ జక్కుల యాదగిరి వేల్పుల సుశీల దాసరి వెంకన్న మన్నె కృష్ణయ్య, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ ఎస్ పి కాలువలో గుర్తు తెలియని వ్యక్తిశవం

**సూర్య ప్రతినిధి ఖమ్మం**

గుర్తుతెలియని మగ వ్యక్తి శవం ఎన్ ఎస్ పి కాలువలో కొట్టుకొస్తుండగా, స్థానికుల సమాచారం మేరకు పోలీస్ సిబ్బంది అట్టి శవమును కాలువ నుంచి బయటకు తీసి ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్ మార్చురీ కి తరలించారు, మృతుని వయసు సుమారుగా 30 సంవత్సరాలు ఉంటుంది, ఆచూకీ తెలిసినవారు ఖానాపురం హవేలీ పోలీసువారికి తెలియజేయాలని ఖానాపురం హవేలి ఇన్స్పెక్టర్ రడం భాను ప్రకాష్ విజ్ఞప్తి చేశారు. ఫోన్ నెంబర్లు. 8712659119, 8712659120.

# కొరిపల్లి శ్రీనివాస్‌ను సన్మానించిన మాదిగ సంఘాల నాయకులు



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

కొరిపల్లి శ్రీనివాస్ కు డాక్టరేట్ వరించిన సందర్భంగా హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో మాదిగ సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ ను తెలంగాణ మాదిగ హక్కుల దండోరా టీఎంహెచ్డీ వ్యవస్థాపక అధ్యక్షులు జన్ను కనకరాజు మాదిగ తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఇటిక రాజు మాదిగ మాదిగ సంఘాల సమన్వయకర్త లాయర్ మల్లన్న అరుంధతి సేవా సంఘం వ్యవస్థాపకులు సంగీతం రాజలింగం మాదిగ రాజకీయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు చిట్టి పోగు మా దగ్గర ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో జన్ను కనకరాజు, ఇటిక రాజు మాదిగ మాట్లాడుతూ కొరిపల్లి శ్రీనివాస్ అన్నకు డాక్టరేట్ రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు బాలరాజు మాదిగ బోయ వెంకటరమణ మాదిగ రాష్ట్ర కార్యదర్శి ఎంహెచ్డీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాంపల్లి సురేష్ మాదిగ యువసేన రాష్ట్ర అధ్యక్షులు అయినవోలు బాలకృష్ణ మాదిగ హైదరాబాదు సిటీ అధ్యక్షు కొమ్ము కృష్ణ మాదిగ హైదరాబాద్ సిటీ అధ్యక్షులు నాంపల్లి ప్రమోద్ శ్రీకాంత్ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ జన్ను సాయి తేజ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో సాగు ప్రోత్సాహకానికి కేంద్రం చేపడుతున్న చర్యలేంటి..?

## – అగ్రిసూర్ నిధుల ద్వారా కొత్త స్టార్టప్ ల మద్దతు లక్ష్యాలేంటి..?

## –లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి

ఖమ్మం (సూర్య బ్యూరో):



తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలు అత్యధికంగా ఉన్నాయని.. ఇక్కడ సుస్థిర వ్యవసాయ ప్రోత్సాహకానికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపడుతోంది..? అని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. అగ్రిసూర్ నిధుల ద్వారా అగ్రి స్టార్టప్ లు, గ్రామీణ సంస్థల మద్దతుకు ఎలాంటి లక్ష్యాలు పెట్టుకున్నారని అడిగారు. దీనికి కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమం, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ గురువారం ఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. అగ్రిసూర్ ఫండ్ ద్వారా కచ్చితంగా సాగును ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. డిజిటల్ అగ్రి ఫ్యూర్ వంటి సాంకేతికతను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, పశు పోషణ, మత్స్య పరిశ్రమ, వ్యవసాయ యాంత్రీకరణ కు అగ్రి స్టార్టప్ లు ఎంతో సహకరిస్తున్నాయని కేంద్ర మంత్రి చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో.. సాగు ఆధారిత ఉపాధి, ఉద్యోగ అవకాశాలను పెంపొందిస్తున్నట్లు చెప్పారు. సహకార, రైతు ఉత్పత్తిదారుల సంస్థ ద్వారా వ్యవసాయంలో అధునాతన పద్ధతులకు శ్రీకారం చుడుతున్నామన్నారు. వ్యవసాయ స్టార్టప్ లకు సంబంధించి.. దేశవ్యాప్తంగా ఒకే విధానం అవలంబిస్తున్నామని ఈ సందర్భంగా.. కేంద్రమంత్రి వివరించారు.

# రూరల్ మండలంలో బి ఆర్ ఎస్ పార్టీకి బిగ్ షాక్

**-మంత్రి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న బి ఆర్ ఎస్ నాయకులు**

ఖమ్మం సూర్య రూరల్ మేజర్ న్యూస్,ఫిబ్రవరి 6,





పాలేరు నియోజక వర్గంలోని ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామానికి చెందిన మండల కో ఆప్షన్ మెంబర్ షేక్.దావూద్, మండల బి.ఆర్.ఎస్ నాయకులు పప్పుల.రమణ మరియు పలు బి.ఆర్.ఎస్ కుటుంబాలు, జిల్లా కాంగ్రెస్ నాయకులు బండి జగదీష్ ఆద్వర్యంలో హైదారాబాద్ మంత్రి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరెంపుల గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ కార్యకర్తలు షేక్ మాలి, పఠాన్ మాల్సూర్,షేక్ కరీం,షేక్ యాకుబ్ పాషా, హైమత్ షేక్, పప్పుల ఫణి కుమార్,మధు,షేక్ దాదాసాహెబ్, షేక్ అజహర్, షేక్ మౌలాలి,షేక్ సుభాని తదితర కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ లో చేరారు.

## గిరిజన ప్రాంతాల్లో స్వచ్ఛమైన తాగునీటి సరఫరాకు కేంద్రం చేపడుతున్న ప్రణాళికలేంటి..?

**– లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**

ఖమ్మం (సూర్య బ్యూరో):



తెలంగాణలోని గిరిజన ప్రాంతాల్లో స్వచ్ఛమైన తాగునీటిని పైపులైన్ల ద్వారా సరఫరా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి ప్రణాళికను అమలు చేస్తోం దని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి గురువారం లోక్ సభలో ప్రశ్నించారు. ప్రధానమంత్రి జన్ జాతీయ ఉన్నత్ గ్రామ అభియాన్ నిర్వహణ గురించి అడిగారు. దీనికి కేంద్ర జల్ శక్తి సహాయ మంత్రి వి.సోమన్న లిఖితపూర్వక సమాధానమిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ నివేదిక ప్రకారం తెలంగాణలో 924 గిరిజన గ్రామాలు (40 శాతం ఎస్టీ గృహాలు ) ఉన్నాయని తెలిపారు. నీ టి సరఫరా మరియు సాంకేతిక అంశాలను రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖలు, మిషన్ భగీరథ అధ్వర్యంలో పర్యవేక్షణ కొనసాగుతోందని అన్నారు. 883 గ్రామాలు ఎం వీఎస్, ఎస్వీఎస్ పథకాల కింద ఉన్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తరపున కావలసిన సహకారం అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని ఈ సందర్భంగా వివరించారు.

## పురపాలక సంఘ మాజీ చైర్మన్ దంపతులను సన్మానించిన పిఆర్టియు మండల శాఖ

వైరా టౌన్( సూర్య న్యూస్):-



స్థానిక పురపాలక సంఘ మొట్టమొదటి చైర్మన్ గా పదవి చేపట్టి ఐదు సంవత్సరాల పదవీ కాలం దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సూత్రకాని జైపాల్ దంపతులను గురువారం పిఆర్టి యు మండల శాఖ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఆర్టియు సంఘం ఉపాధ్యాయ పక్షపాతిగా ఉంటూ,పాలక ప్రభుత్వంతో సఖ్యతతో మెలుగుతూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతుందని తెలిపారుఈ కార్యక్రమంలో పిఆర్టియు సీనియర్ బాధ్యులు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి సత్యనారాయణ,పిఆర్ టియు మహిళా బాధ్యులు నాగబత్తిని స్వప్న,బందారు.పద్మజ, యస్.రూప,పిఆర్ టి యు జిల్లా కార్యదర్శులు యన్.జాన్,కారుమంచి దయాకర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు పాటి.రామ చంద్రయ్య, మండల అధ్యక్షులు వెలిశెట్టి నరసింహారావు ప్రధాన కార్యదర్శి వేమిరెడ్డి గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రాబోయే ఎన్నికలలో బిజెపి తిరుగులేని శక్తిగా నిలవాలి

**-ప్రతీ కార్యకర్త సైనికుల్లా పని చేయాలలి**
**-బిజెపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్**

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



రాబోయే ఎన్నికలలో బీజేపీ తిరుగులేని శక్తి గా నిలపాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపునిచ్చారు. మండలం లోని చెరువుమాధారం లో గురువారం పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ఎంపీటీసీ, జడ్పీటీసీ,సర్పంచ్ ఎన్నికలలో పార్టీ సత్తా చాటాలని అన్నారు.ప్రతీ కార్యకర్త సైనికుల్లా పని చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు ఇంటింటికి వెళ్లి వివరించాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయ టంలో విఫలమైన విష యం గురించి విస్తృ తంగా ప్రచారం చేయాలని సూచించారు. కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలను ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికలలో నమ్మే పరిస్థితిలలో లేరని అన్నా రు.రాష్ట్ర ప్రభుత్వం తీరుపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని అన్నారు. ఎన్ని కలలో ప్రతీ బూత్ అధ్యకుడు బీజేపీ గెలుపు కోసం బాధ్యతలు తీసుకోవాలని సూచిం చారు.ఈ సమావేశంలో మండల నాయకులు సూరేపల్లి జ్ఞానర త్నం,సయ్యద్ మోహినుద్దీన్,తోగాటి నాగ చారి,కొండ హరీష్,కంటు లక్ష్మీనారాయణ,బోళ్ల వెంకటేశ్వర్లు,కొండ ధన మూర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్టేట్ బార్ కౌన్సిల్ బరిలో మర్రి ప్రకాష్

ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్




ఫిబ్రవరి 6 ఖమ్మం నగరం తెలంగాణ స్టేట్ బార్ కౌన్సిల్ లో మాల న్యాయవాదుల ప్రాతినిధ్యం ఉండాలని అక్కడ బలమైన గొంతుక వినిపించాలని ఇండియన్ మాల లాయర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రెంటాల ఆనంద్ అన్నారు. తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బార్ కౌన్సిల్ అభ్యర్థి ఐఎంఎల్ ఏ ప్రధాన కార్యదర్శి మర్రి ప్రకాష్ తో కలిసి గురువారం కొత్తగూడెం జిల్లా కోర్టు ఆవరణలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఎస్సీ వర్గీకరణ పేరుతో కులాలను వేరు చేస్తూ రాజకీయ పార్టీలు ఆడుకుంటు న్నాయని వర్గీకరణ తో మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని చెప్పారు. న్యాయవాదుల్లోనూ అది ప్రస్ఫుటంగా కనిపిస్తుంది అన్నారు. అన్ని అంశాలపై పోరాడాలంటే మాలలకు పదవులతోనే సాధ్య మవుతుంద న్నారు. బార్ కౌన్సిల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఐఎం ఎల్ ఏ అభ్యర్థి మర్రి ప్రకాష్ ను ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో ఇండియన్ మాల లాయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రెంటాల ఆనంద్ ప్రచార కార్యదర్శి పిదతల రాం మూర్తి ఈసీ సభ్యులు కంచర్ల విజయ్ కుమార్ సత్తుపల్లి బార్ సభ్యులు కనిపెడ సుదర్శన్ కొత్తగూడెం బార్ అసోసియేషన్ సభ్యులు గడదేశీ కాంతయ్య, గడిపల్లి మహేష్, శోభారాణి, పత్తిపాటి ఇందిరా ప్రియదర్శిని నల్గొండ బార్ అసోసి యేషన్ సభ్యులు రాచకొండ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వివిధ పార్టీల,కులాల నేతలు అభినందించిన నేత

**-ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ**
**-జననేత ఎప్పుడు పిలిపించినా ఆ జనంలో మేము ఉంటాం**
**-ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా నాయకుడు వడ్లమూడి వెంకటేశ్వర్లు మాదిగ**

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జననేత ఎంఆర్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఏ పిలుపు ఇచ్చిన ఆ పిలుపులో మేముంటాం అని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకుడు వడ్లమూడి వెంకటేశ్వర్లు మాదిగ వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వర్గీకరణ కొరకు ఉద్యమాన్ని స్థాపించి 30 ఏళ్ల గడిచిన అవమానాలు ఆటంకాలు ఎదురైనా విజయం వైపు మాదిగ జాతిని,ఎస్సీ లో ఉన్న ఉపకులాలను నడిపించి విజయాన్ని సాధించిన మందాని మరవలేమన్నారు. భవిష్యత్ కాలంలో కృష్ణ మాదిగ ఏ పిలుపు ఇచ్చిన ఆ పిలుపులో మేము ఉంటామని అన్నారు. 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో ఒక అరుదైన గౌరవాన్ని భారత దేశంలో గౌరవంగా ఇచ్చే డాక్టర్ పద్మశ్రీ అవార్డును పొందటం అన్ని పార్టీలు అభినందించాయని అన్నారు.ఎస్సీ వర్గీకరణ పోరాడి సాధించిన ఏ జాతి మరవదన్నారు. రాబోయే కాలంలో మహా జననేత మందకృష్ణ మాదిగ ఏ పిలిపించినా ఆ పిలుపులో మేము ఉంటామని...ప్రతి ఒక్కరిని ఉంచుతామని తెలియజేశారు.మహా జననేత మంద నాయకత్వంలో ఏ పోరాటానికైనా సిద్ధమని స్పష్టం చేశారు.భవిష్యత్ కాలంలో కృష్ణ మాదిగిచ్చే ప్రతి పిలుపులో పాల్గొంటామని వెల్లడించారు.

## హైదరాబాద్‌లో జరిగే మహాధర్నా జయప్రదం చేయండి

**-రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి**

కల్లూరు, ఫిబ్రవరి06(సూర్య న్యూస్):



బడ్జెట్‌లో తెలంగాణకు బీజేపీ ప్రభుత్వం అన్యాయం చేసిందని సీపీ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి విమర్శించారు.పార్టీ డివిజన్ కమిటీ సమావేశం స్థానిక పార్టీ కార్యాలయం చింతలపూడి జగ్గయ్య భవన్ లో తన్నీరు క్రిష్టార్జునరావు అధ్యక్షతనజరిగింది.ఈ సందర్భంగా మాచర్ల భారతి, జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్ మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో వివిధ రంగాలకు తగిన స్థాయిలో నిధులు కేటాయించకపోవడం నిరసిస్తూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఈనెల 10న హైదరాబాద్లో మహాధర్నా కార్యక్రమం చేపట్టామని ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని నిరసన లో పాల్గొనవలసి ఉందని పిలుపునిచ్చారు.సీతారామ ప్రాజెక్టు కు కనీసం బడ్జెట్లో రూపాయి కూడా కేటాయించలేదని,బయ్యారం పరిశ్రమ ఏర్పాటు ఊసేలేదు అని అన్నారు.రాష్ట్ర విభజనన మయంలో ఇచ్చిన హామీలకు నిధులు కేటాయించలేదని, బయ్యారం పరిశ్రమ ఏర్పాటుపై ఊసేలేదన్నారు.రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీలకు నిధులు కేటాయించలేదని ఆరోపించారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించారని కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా బడ్జెట్ రూపొందించారని విమర్శించారు.అన్ని వర్గాల ప్రజలు ఫిబ్రవరి10న హైదరాబాద్ కదలిరావాలని కోరారు .ఈసమా వేశంలో పార్టీ డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారా యణరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండు రంగారావు, జాజిరి శ్రీనివాసరావు,చలమాల విఠల్ రావు,కల్లూరు మండల కార్యదర్శి మాదల వెంకటేశ్వర్రావు,తల్లాడ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు,పెనుబల్లి మండల కార్యదర్శి గాయంతిరుప తిరావు,వేంసూరు మండల కార్యదర్శి అర్వపల్లి జగన్మోహన్ రావు,డివిజన్ కమిటీ సభ్యులు పాకాలపాటి ఝాన్సీ,శీలం పకీరమ్మ,నాగమణి,నల్లమోతు మోహన్రావు,రావుల రాజబాబు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయిబాబా ధ్యాన మందిర కమిటీ ఆధ్వర్యంలో మహాఅన్నదానం





ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా

**దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్)-** దమ్మపేట మండల కేంద్రంలో శ్రీ సాయిబాబా ధ్యాన మందిర కమిటీ ఆధ్వర్యంలో 30వ వార్షికోత్సవ మహాఅన్నదాన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మెచ్చా శ్రీ సాయిబాబాను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మెచ్చాని కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ వైస్ ఎంపీపీ మల్లికార్జున రావు,మాజీ సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వర్లు,మండల ఉపాధ్యక్షులు గాజుబోయిన ఏసు బాబు,నియోజకవర్గ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీను, యువ నాయకులు పిట్టల లాలు, పానుగంటి గణేష్, తదితరులు ఉన్నారు.

# దేశానికే ఆదర్శం తెలంగాణ ప్రభుత్వ కులగణన

**స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్**

**ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన బిసి నాయకులు**

**బిజెపి,బిఆర్ఎస్ పార్టీలు అంకెల గారడి చేస్తున్నాయి**

**కులగణన చరిత్రాత్మకం ఓబీసీ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు**



**జూలూరుపాడు, సూర్య(మేజర్న్యూస్) -** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సామాజిక, విద్య, ఆర్థిక, ఉపాధి, రాజకీయ కులగణన దేశానికే ఆదర్శమని కాంగ్రెస్ ఓబిసి సెల్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు ఒక ప్రకటనలో తెలిపారు. బిసి స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్ సూచనలతో భద్రాద్రి కొత్తగూడెం ఓబీసీ జిల్లా అధ్యక్షుడు అల్లాడి నరసింహారావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా అల్లాడి నరసింహారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా అధికారంలోకి వచ్చిన ఏడాదిలో బీసీ జనాభా గణాంకాలపై కుల గణన చేయడం సంతోషకరమన్నారు.సర్వే నివేదికను పూర్తి చట్టబద్ధత కల్పించి, కమిషన్ ఇచ్చిన నివేదికను మంత్రిమండలి అమల్లోకి తెచ్చినందుకు హర్షం వ్యక్తం చేసారు. చట్ట సభల్లో బీసీ ప్రజలకు సముచిత స్థానం కల్పించాలన్న రాహుల్ గాంధీ ఆలోచనలను అమలు చేసిన తెలంగాణ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో బీసీలు కుల గణన చేయాలని ఆయా ప్రభుత్వాలకు వినతి పత్రాలు ఇచ్చిన స్పందించలేదని, రాహుల్ గాంధీ సూచనలు మేరకు రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేసి దేశానికే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందన్నారు.బిసి లకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ,మైనార్టీ వర్గాలకు మేలు జరిగే అవకాశం ఉందన్నారు. విద్యా, ఉపాధి, రాజకీయాలు రంగాల్లో బిసి లకు ప్రాధాన్యత కలిగేలా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రిజర్వేషన్ల ను స్వాగతిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా కార్యదర్శి సాయి,కొత్తగూడెం ఓబీసీ పట్టణ అధ్యక్షులు జయప్రకాష్, నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు గౌస్, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఉస్మాన్, పాల్వంచ మండల అధ్యక్షులు కట్టా సోమయ్య, జూలూరుపాడు మండల అధ్యక్షులు రామకృష్ణ, చండ్రుగొండ మండల అధ్యక్షులు వై శివ, ఓబీసీ నాయకులు మెంతులు కృష్ణ, ఓరుగంటి శీను, బీరెల్లి భద్రం, సంగు యాలాద్రి, దావతు తదితరులు పాల్గొన్నారు.

# పేదల, కష్ట జీవుల, కార్మికుల పార్టీ సిపిఐ

**అర్హులైన పేదలందరికీ షరతులు లేకుండా సంక్షేమ పథకాలు అందించాలి**

**స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తల సిద్ధం కావాలి**

**ఎమ్మెల్యే కూనంనేని సహకారంతో పేద ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలు**

**సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం**



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)-** పేద ప్రజలు, కష్టజీవులు,కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం అన్నారు. గురువారం మండల పరిధిలోని కారె గట్టు, సారకల్లు గ్రామాలలో సీపీఐ శాఖ మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన విశ్వనాథం మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ షరతులు లేకుండా సంక్షేమ పథకాలు అందించాలని, రాష్ట్ర ప్రభుత్వం నాలుగు గ్యారెంటీ అమల కోసం నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో ప్రకటించిన అర్హత జాబితాలో సాంకేతిక కారణాలతో అనేక మంది పేదలకు ఇంద్రమ్మ ఇల్లు,నూతన రేషన్ కార్డులు, రైతు భరోసా పథకాల జాబితాలో పేర్లు రాలేదని అన్నారు. అధికార యంత్రాంగం నిష్పక్షికతంగా అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా సర్వే చేపట్టాలని కోరారు. కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సహకారంతో పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందేందుకు సీపీఐ కృషి చేస్తుందన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిపిఐ నాయకులు కార్యకర్తలు సంసిద్ధం కావాలని, సిపిఐది వందేళ్ల చరిత్ర అని మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా ప్రజాక్షేత్రంలో మనగలుగుతామన్నారు. నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిస్కారంకోసం, పార్టీ పటిష్ఠతకోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని, స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు నియోజకవర్గని అన్ని విధాల అభివృద్ధి చేయటానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రతి పంచాయతీలో సిపిఐకు ప్రాతినిధ్యం వచ్చే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం కారేగట్టు సిపిఐ నూతన శాఖ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, నాయకులు నిమ్మల రాంబాబు, చెన్నయ్య, కొంగర అప్పారావు, మాజీ ఎంపీటీసీ ఉండ్రాతి రవి, నురా గురుమూర్తి. శాఖ కార్యదర్శిగా కోరం చంద్రశేఖర్, సహాయ కార్యదర్శిగా షణ్ముఖ చారి, నల్ల మోసు నరసింహారావు, కొత్త సురేష్ రెడ్డి, వాసం యాదగిరి, సర్ప శ్రీకాంత్, మడివి అజయ్, వెంకన్న, నర్సిరెడ్డి, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యారంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలి

**పిడిఎస్‌యు మాజీ నేత గౌని నాగేశ్వర్ రావు**

**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)-** విద్య రంగాలు నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కొత్తగూడెంలోని రైటర్ బస్తి ఐఎఫ్ టియు కార్యాలయంలో జరిగిన పిడిఎస్ యు ముఖ్య కార్యకర్తల సమావేశం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం కొత్తగూడెం పట్టణ నాయకులు పి.వెంకటేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పిడిఎస్‌యు ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు గౌని నాగేశ్వర్ రావు మాట్లాడుతూ విద్యారంగం అనేక సమస్యలతో సతమతమవుతుందని విద్యా రంగంలో నెలకొని ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారన్నారు. విద్యార్థులకు స్కాలర్షిప్లు రాక రియంబర్స్ మెంట్ రాక వారి సర్టిఫికెట్స్ ని మేనేజ్మెంట్స్ వాళ్ళ దగ్గర ఉంచుకొని ఇబ్బందులకు గురి చేస్తుందని దీనితో వారు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నారని వారన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్షిఫ్ లను కూడా పెంచాలని ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యాలయాలను తయారు చేయాలన్నారు. ప్రభుత్వాలు ప్రైవేట్ విద్యాసంస్థలను ప్రోత్సహిస్తున్నట్టుగా ప్రభుత్వ విద్యాలయాలను ప్రోత్సహించడం లేదని ఆ బడ్జెట్లలోని వారి నిధులను బట్టి అర్థమవుతుందని వారు అన్నారు. ఎలాంటి ఒకటో ఒకరు జరగకుండా విద్యార్థుల పరీక్షలు నిర్వహించాలన్నారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా అందరికీ హాల్ టికెట్లు ఇవ్వాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు పట్టణ నాయకులు రఘు, వెంకటేష్, చరణ్, సతీష్, శశి కుమార్, దీపక్, నితీష్ కుమార్, వెంకటేశ్వర్లు, జస్వంత్, అరుణ్, వేణుగోపాల్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలకు శాసనసభ్యులు కూనంనేని పరామర్శ



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)-** పాల్వంచ మండలంలో పలు కుటుంబాలను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు గురువారం పరామర్శించారు. దీనిలో భాగంగా పాండురంగాపురం గ్రామంలో ఇటీవలే స్వర్గస్తులైన ఈర్ల లక్ష్మయ్య, బై వెంకటేశ్వర్లు, బై కృష్ణయ్య, వళ్ళపు సత్యనారాయణ,మరియు రెడ్డిగూడెంలో దొంతోజు సోమయ్య చారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారితో పాటు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సిపిఐ నాయకులు అడుసుమిల్లి సాయిబాబా, నాగరాజు, వెంకన్న, జాక్కరయ్యా, నరేందర్, సతీష్, ఆఫీస్ సెక్రటరీ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# నూతన భవనము ప్రారంభించిన.. పాత కార్యాలయాన్ని ఖాళీ చేయని ఫారెస్ట్ అధికారులు



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏర్పడి సుమారు 8 సంవత్సరాలు గడుస్తుంది. అందులో భాగంగా.. టేకులపల్లి మండల రేంజ్ ఆఫీస్ కార్యాలయాన్ని లక్ష్మీదేవి పల్లి పార్కు పక్కన ఉన్న భవనాన్ని కేటాయించారు. అయితే టేకులపల్లి మండలంలో ఫారెస్ట్ ఆఫీస్ అందుబాటులో ఉండాలని ఉద్దేశంతోటి ప్రభుత్వం రూ.45 లక్షలతో ఫారెస్ట్ రేంజ్ ఆఫీస్ కార్యాలన్నీ నిర్మించి. చేసి ప్రారంభోత్సవం చేసుకోవడం కూడా జరిగింది. నూతన భవనము ప్రారంభం జరిగి నెలలు గడుస్తున్న అధికారులు ఎవరూ అక్కడికి వెళ్లకపోవడం. కొత్తగూడెం హెడ్ కోటర్ లోనే ఉంటున్న కొంతమంది ఫారెస్ట్ అధికారులు.. సిబ్బంది. తమ అవసరాలకు అనుగుణంగా ఇక్కడే బాగుందంటూ కాలయాపన చేస్తూ ఇక్కడే కార్యాలయంలో కొనసాగుతున్నారు. టేకులపల్లి మండలంలో నిర్మాణమైన భవనంలో ఏ అధికారులు అందుబాటులో ఉండకపోవడంతో అక్కడ ప్రజలు సైతం లక్ష్మీదేవి పల్లి కార్యాలయానికి రావాల్సిన అవసరం ఏర్పడుతుంది. లక్ష్మీదేవిపల్లిలో ఉన్న కార్యాలయాన్ని ఖాళీ చేస్తే దూర భారం అవుతుందని కొంతమంది కావాలని ఈ కార్యాలయంలోనే మకాం పెట్టి ఇక్కడే ఉండేందుకు ఇష్టపడుతు న్నట్టు కొంతమంది ఫారెస్ట్ ఇబ్బంది బహిరంగంగానే పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఫారెస్ట్ ఉన్నంత అధికారులు. నూతనంగా ప్రారంభించబడిన కార్యాలయం లోనే విధులు నిర్వహించే లాగా అక్కడి అవసరాలు అనుగుణంగా ఫారెస్ట్ అధికారులు సిబ్బంది పని చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు

## గ్రామపంచాయతీలో సమస్యలపై సెక్రటరీలు ప్రత్యేక దృష్టి సారించాలి

**తాగునీటి సమస్య లేకుండా చూడాలి**

**డిఎల్పిఓ సుధీర్ కుమార్**



**పినపాక, సూర్య (మేజర్ న్యూస్) –** గ్రామపంచాయతీలో ప్రాథమికంగా ఉండే సమస్యలపై సెక్రటరీలు ప్రత్యేక దృష్టి సారించాలని డిఎల్పిఓ సుధీర్ కుమార్ సెక్రెటరీలకు సూచించారు. గురువారం ఆయన పినపాక మండలం లో ఆకస్మికంగా పర్యటించారు. ఎంపీఓ వెంకటేశ్వరరావు తో కలిసి సీతారామపురం గ్రామపంచాయతీని పరిశీలించారు. గ్రామపంచాయతీలో డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక, కంపోస్ట్ ఎరువు తయారు చేసే విధానాన్ని పరిశీలించారు. ప్రతిరోజు సేకరించిన చెత్తలో తడి చెత్తలో పొడి చెత్తను వేరుచేసి కంపోస్ట్ ఎరువుగా తయారు చేయడానికి ఆయన పరిశీలించి తగు సూచనలు సలహాలు చేశారు. గ్రామ సెక్రటరీలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. వేసవిలో తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి , పైప్ లీకేజీ పనులు ఉంటే సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత పంచాయతీలది అన్నారు. అనంతరం సీతంపేట, భూపాలపట్నం గ్రామపంచాయతీలలో రికార్డులను పరిశీలించారు. ప్రతిరోజు రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఇంటి పన్నులు సకాలంలో వసూలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పాత పద్ధతిలోనే కార్మికులకు జీతాలు చెల్లించాలి

**బిజెపి మండల అధ్యక్షులు మాలోత్ గాంధీ నాయక్**




**లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్)–** గ్రామ పంచాయతీలలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు పాత పద్ధతిలోని జీతాలు చెల్లించాలని లక్ష్మీదేవిపల్లి మండల బిజెపి అధ్యక్షులు మాలోత్ గాంధీ నాయక్ డిమాండ్ చేశారు. లక్ష్మీదేవిపల్లి మండలం ప్రధాన సెంటర్లో సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న కార్మికుల సమ్మె శిబిరాన్ని గురువారం ఆయన సందర్శించి మద్దతు తెలిపి మాట్లాడారు. సమస్యల పరిష్కారంతో పాటు జీతాలు చెల్లింపు విషయంలో గత కొద్దిరోజులుగా కార్మికుల సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. గతంలో జీతాలు చెల్లించిన విధానాన్ని ఇప్పుడున్న ప్రభుత్వం అమలు చేయకుండా తక్కువ వేతనాలు ఇస్తుందని తెలిపారు. వేతనాలు తక్కువ ఇవ్వడం వల్ల కుటుంబ జీవనం అగమ్య గోచారంగా మారిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ సర్కార్ జీతాలలో కోతలు విధించడం సరైన కాదన్నారు. కార్మికుల శ్రమకు తగ్గట్టుగా వేతనాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన బడ్జెట్ బీదోళ్ళకు కాదు బడాబాబులకే

**సిపిఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు**



**చర్ల, సూర్య (మేజర్ న్యూస్) –** కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన నూతన బడ్జెట్ ప్రజా వ్యతిరేకంగా ఉన్నదని సిపిఎం చర్ల మండల కార్యదర్శి మచ్చ రామారావు అన్నారు. నూతన బడ్జెట్ విధానాలకు నిరసనగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలోని ప్రజా సంఘాల నేతృత్వంలో గురువారం చర్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మచ్చ రామారావు మాట్లాడుతూ దేశంలోని కార్మికుల శక్తిని కారు చౌకగా కార్పొరేట్ సంస్థలకు దోచి పెట్టేందుకు బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారులకు అనుకూలంగా నూతన బడ్జెట్ విధానాలను ప్రవేశపెట్టిందని మండిపడ్డారు. విభజన హామీ ప్రకారం తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్లో నిధులు కేటాయించకుండా మొండి చేయి చూపడం తెలంగాణ ప్రజలపట్ల కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేనితనానికి నిదర్శనం అని అన్నారు. బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం సహజ వనరులను, ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టి దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎకనామిక్ సర్వే రిపోర్టులను సైతం బడ్జెట్ రూపొందించేటప్పుడు పరిగణలలోకి తీసుకోవడం విడ్డూరమన్నారు. నిత్యావసర సరుకుల ధరలను ఇబ్బందిగా పెంచడం వల్ల పేద మధ్యతరగతి ప్రజలకు కొనుగోలు శక్తి తగ్గిందని, ఉద్యోగాలు ఉపాధి కల్పించే దిశగా ప్రయత్నాలు చేయకపోవడం వల్ల యువత, కార్మికులు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారన్నారు. భీమా రంగంలో ఎఫ్ ఐ డి లను పెంచడం వల్ల జాతీయ భీమా సంస్థ బలహీనపడుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బయ్యారం ఉక్కు పరిశ్రమకు, రైల్వేకు బడ్జెట్ కేటాయించలేదని అన్నారు. నూతన బడ్జెట్ ముమ్మాటికి పెట్టుబడిదారుల కోసమే ప్రవేశపెట్టారని దీనివల్ల సాధారణ ప్రజలకు ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎటువంటి ఉపయోగం ఉండబోదని, నూతన బడ్జెట్ ను ప్రజలంతా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సొంది నారాయణ, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం నాయకులు కారం నరేష్, వరదల వరలక్ష్మి, సిఐటియు నాయకులు పామర్ బాలాజీ, ఐద్వా అధ్యక్ష కార్యదర్శులు పొడుపు గంటి సమ్మక్క, తాటి నాగమణి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బందెల చంటి, ఊడుగుల షారోన్ తదితరులు పాల్గొన్నారు.

## డార్విన్ సిద్ధాంత పరిణామక్రమ ప్రచార ఉద్యమం పై అవగాహన



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని కృష్ణవేణి కాలేజీ లో జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ వారి ఆధ్వర్యంలో డార్విన్ సిద్ధాంత పరిణామక్రమ ప్రచార ఉద్యమం పై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఎం సుబ్బారావు, రాష్ట్ర బాధ్యులు ఏ కస్తూరి , ప్రధాన కార్యదర్శి ఎం మోహన్ రావు , కార్యదర్శి సిహెచ్ తిరుపాలు పాల్గొన్నారు. దీనిలో భాగంగా కాలేజీ బాధ్యులు రమణ డార్విన్ జీవ పరిణామక్రమ సిద్ధాంత ప్రచారోద్యమ గోడ పత్రికను ఆవిష్కరించారు. కస్తూరి జన విజ్ఞాన వేదిక మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా పనిచేస్తుందని ప్రజలలో ప్రశ్నించే స్వభావాన్ని శాస్త్రీయ ఆలోచన విధానాన్ని పెంపొందించుటకు కృషి చేస్తుందని తెలిపారు. ఎం సుబ్బారావు డార్విన్ జీవ పరిణామ క్రమంలో జీవులు ఉద్భవించి అనేక రకాలుగా మార్పు చెంది వేల కోట్ల సంవత్సరాల తర్వాత ఈ మానవ రూపం పొందారని వివరించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**జిల్లా మైనారిటీ నాయకులు మునీర్**



**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్న్యూస్)–** స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఏ సమయంలోనైనా వచ్చే అవకాశం ఉన్నందున బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ నాయకులు మునీర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో విపరీతమైన వ్యతిరేకత ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రజలు కెసిఆర్ ను కోరుకుంటున్నారని, దొంగ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయలేకపోతున్న వలన విశ్వాసాన్ని ప్రభుత్వం కోల్పోయిందన్నారు. బి ఆర్ఎస్ పార్టీ నాయకులు నిత్యం ప్రజల్లో ఉండాలని ఎంపిటీసీ, జడ్పిటిసి, సర్పంచ్, వార్డ్ నెంబర్లు గా బరిలో నిలిచే అభ్యర్థులు ప్రజలతో మమేకం కావాలన్నారు. వారి సమస్యలు తెలుసుకుని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చూడాలన్నారు. అత్యధిక స్థానాల్లో బిఆర్ఎస్ జండా ఎగరేయాలని సమిష్టిగా కృషి చేయాలని ఆయన కోరారు.

## ఐఎన్ టియుసి బ్రాంచ్ సెక్రెటరీగా విప్లవ కుమార్



**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)–** కొత్తగూడెం ఏరియాలోని ఐఎన్ టియుసి నాయకులు విప్లవ కుమార్ కి బ్రాంచ్ సెక్రెటరీ వచ్చిన సందర్భంగా జీ.కే.ఓ.సి.పి.లో ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ ఆధ్వర్యంలో జి.కే. ఓ.సి. మేనేజర్ కు గురువారం పరిచయం చేసారు. అలాగే వి.కే.ఓ.సి, ఎప్పుడు ప్రారంభిస్తారని, త్వరగా ప్రారంభించే విధంగా చూడాలని త్వరగా వీ.కే ఓ సి, వచ్చినట్లయితే ఉద్యోగులకున్న సమస్యలు తొలిగిపోతాయని ఈ సందర్భంగా ఐఎన్టి యుసి నాయకులు మేనేజర్ తో చర్చించారు. విప్లవ కుమార్ తనకు బ్రాంచ్ సెక్రెటరీ పదవి ఇచ్చినందుకు ఈ ఐఎన్టిటియుసి అధినాయకత్వం సంజీవరెడ్డి , జన ప్రసాద్ , త్యాగరాజు , రజాక్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శి గోపు కుమార్ స్వామి, ట్రెజరర్ భీముడు, బ్రాంచ్ సెక్రెటరీ విప్లవ కుమార్, కనకం కుమార్ స్వామి, వసంత్ కుమార్, దుర్గా సింగ్, రెహమాన్, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణాభివృద్ధి శాఖలోని నియామకాలపై స్పష్టతనివ్వాలి

**మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎండి యాకూబ్ పాషా**



**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)–** కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ క్రింద స్థాపించబడినట్లు చెబుతున్న నేషనల్ రూరల్ డెవలప్ మెంట్ అండ్ రీక్రియేషన్ మిషన్ (ఎన్.ఆర్.డి.ఆర్.ఎం) అనే సంస్థ పరిధిలో ఉమ్మడి రాష్ట్రాల్లో నియామకాలు చేపడుతున్నట్లు వచ్చిన ఉద్యోగ ప్రకటనలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టతనివ్వాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండి. యాకూబ్ పాషా గురువారం ఒక ప్రకటనలో కోరారు. గత రెండు రోజుల నుండి పలు దినపత్రికలలో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలోని పలు విభాగాల్లో 13,762 ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలని ఉద్యోగ ప్రకటనలు రావడంతో స్పందించిన నిరుద్యోగులు ఈ ఉద్యోగాలకు ఆన్లైన్ చేసుకోవటానికి ఒకపక్క సిద్ధమవ్వగా, మరో పక్క ఈ ఉద్యోగ నియామక నోటిఫికేషన్ ఫెక్ అని పలు పత్రికా సంస్థల ద్వారా సోషల్ మీడియా వేదికగా ప్రకటనలు వస్తున్నాయని, ఈ నియామకాల పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విచారణ చేసి స్పష్టతనిచ్చి నిరుద్యోగులకు ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని, లేని యెడల రాష్ట్రంలోని నిరుద్యోగుల వివరాలు సైబర్ నేరగాళ్ళ పరిధిలోకి వెళ్ళే ప్రమాదముందని హెచ్చరించారు.